ఆదివారం

ప్రజాశక్తి

మార్చి 6, 2005

కథా నిలయం
శ్రీకాకుళం

Entered

"ఐ...రోబో"

నీ బాంచెన్ దొరో

(6-3-2005నుంచి
12-3-2005 వరకు)

హ్యాపీ బర్త్‌డే

మంజుభార్గవి
5సం॥. 7-3-2000
కళ్యాణి-రవికుమార్
వలేటివారిపాలెం-ప్రకాశం

ప్రవల్లిక
8సం॥, 8.3.1997
రాణి-వరప్రసాద్
రాణిగారితోట-విజయవాడ

వినీత్‌కుమార్
మార్చి-8
పద్మ-రంగయ్య
కల్మల్‌చెర్వు

రమ్య
4సం॥, 10.3.2001
మల్లేశ్వరి-సత్యనారాయణ
ములకలపల్లి-ఖమ్మం

ఉషారాణి
విజయ-అశోక్
రాయచూర్-కర్ణాటక

పరంజ్యోతి
7సం॥మార్చి-1998
భాగ్యలక్ష్మి-రఘుపతి
ఆరుట్ల-రంగారెడ్డి

విశాలాక్షి(కీర్తి)
1సం॥మార్చి-04
భాగ్యలక్ష్మి-రఘుపతి
ఆరుట్ల-రంగారెడ్డి

శ్రీలహరి
అనిత-శ్రీనివాసరావు
ఖమ్మం

రామేశ్వరి
9సం॥-1996
అలివేలు-జనార్థన్
రుద్రారం-రంగారెడ్డి

వరలక్ష్మి
సత్యవతి-యాదగిరి
మిర్యాలగూడ-నల్లగొండ

సి.మధు
3సం॥-2002
సువర్ణమ్మ-నాగేంద్ర
రాగులపాడు-అనంతపురం

ఫిరోజ్‌ఖాన్
2సం॥. మార్చి-2003
పరిహాద్‌బాను-చాంద్‌బాషా
ఓబుళదేవరచెరువు

ప్రణీత్
1సం॥-2004
భారతి-చంద్రశేఖర్
ఇందిరాగాంధీనగర్-కర్నూలు

ఆదర్శగౌడ్
లక్ష్మి-మాణయ్య
మారేపల్లి-మెదక్

లక్ష్మీశ్రేష్ఠ
2సం॥మార్చి-2003
రజని-దామోదర్
రాంనగర్-హైదరాబాద్

శ్రీరామ్ సందీప్
శ్రీలత-గోపాలరావు
తల్లాడ-ఖమ్మం

రీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



వాహ్ సానియా

20వ తేదీ సంచికలో "వాహ్...సానియా" కవర్‌స్టోరీ బాగుంది. చిరుప్రాయంలోనే ప్రపంచ టెన్నిస్‌లో భారత దేశ కీర్తి పతాకాలను ఎగురవేసిన ఆమె ప్రతిభ నవయువ్వన యువతకు ఆదర్శనీయం. అంతేగాక ర్యాంకు సాధించాలన్న కోరిక నెరవేరాలని కోరుకుంటున్నాను. సానియా మీర్జా ఆత్మవిశ్వాసం, అకుంఠిత దీక్ష, పోటీతత్వం ఆంధ్ర యువతకు ఆదర్శం కాగలదు.

-పొట్లపల్లి మహేశ్‌బాబు,
ఎల్లూరు, మహబూబ్‌నగర్‌జిల్లా

కవర్‌స్టోరీ

హైదరాబాద్‌లో జరిగిన ఓపెన్ ఫైనల్ మ్యాచ్‌లో పద్దెనిమిదేళ్ళ సానియా అగ్రశ్రేణి అవ్వడం గర్వకారణం. అంతర్జాతీయ టైటిల్ హస్తగతం చేసుకోవడం యావత్ భారత్ మహిళాలోకానికే తలమానికం.

-సిరిపురపు సంపూర్ణ చంద్రిక,
ఎనికేపాడు, విజయవాడరూరల్

యువతరం ఆశ

పిల్లల్ని చదువుకోమని చెప్పే తల్లిదండ్రులేగాని, వాళ్ళలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేవారు బహుస్వల్పం. ఎవరినోట విన్నా సంచలనాల సానియా గురించే. స్త్రీలు అన్ని రంగాల్లోనూ పురుషులతో పోటీ అని నిరూపించి, తనకంటూ ఓ స్థానాన్ని స్వంతం చేసుకున్న సానియా గురించి కవర్‌స్టోరీ యువతకు స్ఫూర్తిదాయకం.

-శైలజా సనత్, విశాఖపట్టణం

కథ బాగుంది

'అవ్వోయ్ బూసి' కథ నేటి వాస్తవ సంఘటనలకు ప్రతిరూపం. టూరిస్ట్‌గైడ్‌లో 'తారామతి బారాదరి' గురించి మాకు తెలియని విషయాలెన్నో తెలుసుకున్నాము. కవర్‌స్టోరీలో సానియా మీర్జా అతి చిన్నవయస్సులోనే టెన్నిస్ క్రీడాకారిణిగా వెలుగొందటం భారత దేశానికే గర్వకారణం. కళాసాహితిలో అమ్రిష్ పురి గురించి బాగా రాశారు.

కొత్తపల్లి శ్రీ వెంకటరమణ,
పెదపళ్ళ, తూ.గో.జిల్లా

సాహసం సేయవే...

ఇంతిసంగతుల్లో 'సాహసం సేయవే ఢింబకీ సొమ్ములొచ్చునులే' రచన బాగుంది. ఆడవాళ్ళకు కూడా టీవీ సాహసాల పోటీలు పెట్టి డబ్బు ఇవ్వడాలు చూస్తున్నాం. కానీ ఆ ఆడవాళ్ళ భర్తల తాగుబోతుతనాన్ని, దాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాల్ని ఎదురించే సాహసాలు చేయడం లేదు. జీవనశైలిలో మ్యారేజీబ్యూరోల సంస్కృతి గురించి, పుస్తకపరిచయంలో చే గువేరా గురించి రాసినది చది ఎన్నో విషయాలు అర్థంచేసుకున్నాం.

-ఎం లలిత, కంచరాం
శ్రీకాకుళం జి



అమ్రిష్‌పురి

కళాసాహితి శీర్షికలో 'అనుపమాన విల అమ్రిష్‌పురి' గురించి చాలా విశేషాలు వివరించారు ఒక మంచి నటుణ్ణి కోల్పోయామా అన్నంత బా కలుగుతుంది ఆ వ్యాసం చదువుతుంటే. కార్టూ కదంబం బాగుంది.

-గోరంట్ల బాబాకృష్ణ
నక్కబొక్కలపాడ

కళావిలువల విలన్

అమ్రిష్‌పురి పుట్టుపూర్వోత్తరాలు నటనావిలువలు చాలా విపులంగా వివరించారు ఎంతోమంది యాక్టర్లు 'విలన్లు'గా దర్శనమిచ్చారు. కా అమ్రిష్‌పురి రాకతో విలనిజానికి కొత్త రూపురేఖల వచ్చినట్లయ్యింది. అనతికాలంలోనే బాలీవుడ్ టాలీవుడ్‌లలో తన నటనా ప్రావీణ్యాన్ని చూపాడు.

-ఎం డి ముస్తఖీమ్, కొల్లాపూ

మత్తు వదలరా

నేటి యువత మద్యపానం మత్తులో పడి మధుమేహ వ్యాధికి గురవ్వుతున్నారు. మధుమేహంతో స్థూలకాయం వచ్చి తీవ్ర ఆరోగ్యహాని జరుగుతుందని ఆరోగ్యం శీర్షికలోని వ్యాసం చక్కగా వివరించింది.

-కుమ్మరి భూమయ్య, కళావతి
దౌల్తాబాద్, మెదక్‌జిల్లా

వడ్డించేవాడు...!

"వడ్డించేవాడు మనవాడే అయితే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే" అన్నది తరతరాల సామెత ప్రకారం రూలే కదండీ !

అలాగని...ఎక్కడ కూర్చున్నా పరవాలేదని పెళ్ళి భోజనాల డైనింగ్ టేబుల్స్‌లో ఏ బల్ల ఖాళీగా ఉంటే ఆ బల్ల వద్ద కూర్చునే రోజులా ఇవి అనే దౌటు పద్దామంటే ఇకంతే.

మొదటి బంతిలోనే, వడ్డన మొదలయ్యే మొదటి సీటులోనే అయితే ఏ ధోకా లేదనిపించిందో ఇక ఎక్కడా కుదురుగా కూర్చోలేం కదా!

భోజనాలు, పెళ్ళి తాలుకు ఖర్చుల వ్యవహారాలు చూసే అర్థికశాఖామాత్యుడు వురఫ్ ఆ ఇంటి పెళ్ళిపెద్ద మాత్రం క్యాష్‌బ్యాగ్ తన చంకలో గట్టిగా నొక్కిపెట్టి హడావుడిగా తిరుగుతున్నాడులేండి.

ఆయన ముఖం చూస్తే 'చిదంబర' రహస్యంలా పైకి ఏవీ తెలియకుండా అంతా బాగేనన్నట్లుంది.

అంచేత ఎక్కడ కూర్చున్నా భోజనానికేం లోటు లేదన్నట్లే కదా!

తీరా వడ్డన మొదలయ్యాక గానీ అర్థం కాలేదు...

కొందరికి వడ్డించినవి మిగిలినవారందరికీ వడ్డించడవే లేదు. చాలామందికి కొన్ని వంటకాలు చూపించి, వాసన తగిలేట్లుగా మాత్రమే తీసుకెళ్ళి ఆ కొందరికే వడ్డించేస్తున్నారు.

క్యాష్‌బ్యాగ్ పెళ్ళిపెద్ద అటూఇటూ తిరుగుతూ డిటో చిదంబర దరహాస వదనంతో షరా మామూలుగానే...

అందరికీ వడ్డించుతామని అనిపించేటట్టుగానే వాతావరణం ఉంది మరి. వడ్డించేవాణ్ణి మీవాడినే అన్నట్టుగానే ఉంది మరి. పదార్థాలన్నీ అందరికీ కనపడేట్టుగా పేర్చేవున్నాయి మరి.

కానీ భోజనాల వడ్డన తీరు ఇలా ఉంది!

ఈ నా దౌటుని ఎవరన్నా అయ్యా చిదంబరంగారూ ఏవిటిది అని అడిగేరు...

ఈ వ్యవహారం అంతా మొన్న హస్తినాపురమందు ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవహారం గురించి

అని అనుకోగలరు. ✤

ఈ సంచికలో . . .

ఓరా! . . . 3
కార్టూన్ కదంబం... . . . 4
కవర్ స్టోరీ . . . 5
జీవనశైలి . . . 10
బాలల కథ . . . 11
బాలనేస్తాలు . . . 12
ఇంటి సంగతి . . . 16
కచేరి . . . 17
ఆరోగ్యం . . . 18
పుస్తక పరిచయం . . . 21
న్యాయసలహాలు . . . 24

ఇంకా...

పెళ్ళి కౌన్సిల్!

కథ ... 8, 9

రంగుల జలతారు

రియల్ స్టోరీ ... 14, 15

గోదావరి లోయ ఆదిలాబాద్

టూరిస్ట్‌గైడ్ . . . 21

ఆర్తులను ఆదుకోవడమే కళాసేవగా...

కళాసాహితి . . . 22, 23

ఓరా!

అయితే ఓకే... ఐ టూ లవ్ యూ!

ఇటీవల ఢిల్లీ లవ్వర్లకో బెడదొచ్చిపడింది. కాలేజీ గోడల మీద "ఫలానా లవ్స్ ఫలానా అహో!!" అని రాసే అలవాటున్న ప్రేమిక్‌మహాన్‌లున్నారు. అలాంటి లవ్వేశ్వర్రావులూ, ప్రేమేశ్వరీలు కుతుబ్‌మీనార్, జంతర్‌మంతర్, బాపూ ఘాట్ లాంటి చారిత్రక ప్రదేశాల దగ్గరుండే శిలాఫలకాల మీద కూడా ఎంచక్కా రాయడం మొదలెట్టారు. సెక్యూరిటీగార్డులెంత కాపలా కాసినా ఐ లవ్ యూ గోడ రాతల లైలమ్మల, మజ్నుయ్యల జోరు తగ్గటం లేదు. దానితో ఒళ్ళూ కళ్ళూ మండిన గవర్నమెంటువారు, పదివేల రూపాయల రొఖ్ఖం జుర్మానా, మూడు సంవత్సరముల కారాగారవాసము శిక్షను ప్రేమించువారెవ్వరైనా అలా రాయొచ్చని తాకీదులివ్వబోతున్నార్ట. అందుచేత గోడచాటు ప్రేమరాతలవారిని ఫైన్ అండ్ ఇంప్రిజన్‌మెంట్ "ఓకే ఐ లవ్ యూ టూ" అంటుందట! పారా హుషార్ !!



"హలో... ఇరవైనాలుగు లక్షల సెల్ స్పీకింగ్"

డబ్బున్న మారాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అంటార్ట మన పాతతరం వారు. ఇప్పుడైతే "...డాబులకు కొదవా" అనాల్సొస్తోంది... ఏం చేస్తాం మరి!? డబ్బులతో బొబ్బలెడుతున్న ఓ సౌత్ కొరియా బాబయ్య బంగారంతో తాపడం చేయించిన సెల్‌ఫోన్ వాడుతున్నాడు. అంతేకాదు ఆ సెల్ ముఖాన 240 వజ్రవైఢూర్యములనలంకరించాడు. ఆపైన క్రిస్టల్ గ్లాస్‌తో తయారైన విండోను ఏర్పాటుచేయించుకున్నాడు. వజ్రవైఢూర్యకనక ఖచ్చిత క్రిస్టల్ గ్లాస్డ్ సెల్‌ఫోన్‌ను, మూణ్ణెల్లపాటు పదిమంది డిజైనర్లు తయారుచేశారు. "హల్లోల్లోల్లోల్లో...ఎవరూ ఆవతల...ఇరవైన్నాల్గు లచ్చల ఫోనాయనేనా వాగుతుండాదీ..." అని ఎవరన్నా అనగలరా!!!

బిగ్గు బెదరూ... నువ్వు కానిచ్చేయ్!



అమితాబన్నయ్యను పెద్దన్నయ్యా అని ఇటు తెలుగులో అంటే ఆయనకర్థంగాదు. బడేమియా అందామా...అంత షోగ్గా వుండదు మరి! అందుకే బిగ్ బ్రెదర్ అనాలనుకుని షార్ట్ కట్‌లో బిగ్ బి అంటున్నారు. ఆ రెండో బి కి దీర్ఘం ఇచ్చి బీ... అన్నారో, కొంపలు మునుగుతాయి. బడేమియా గుస్సా కరేగా. ఎంత చిన్న వేషమయినా కాదేదీ నా యాక్షనకనర్హం అన్నంటున్నాడీ మధ్య బిగ్ బి. తలనొప్పి బిళ్ళకూ, బలమిచ్చు లేహ్యాలికీ, తెల్లవెలుగుల టార్చ్‌లకూ, చాక్లెట్‌ల రేపర్లిప్పడానికి అన్నింటా జోరీగలా...సారీ ఇంగ్లీషు...ఇంగ్లీషు...బీ లా బుల్లితెర మీద వాల్తాడు. పెద్దతెరమీద కూడా మీ వంటి ఎక్స్‌పీరియన్స్ (ముదురు వయస్సు) హీరోలను చూడాలనుకుంటున్నారా జనం అని అడిగారనుకోండి...లేకపోతే మీరు నా దగ్గరకు రావాలనుకోరు కదా అని విలేఖర్లచేత గడుసన్నయ్య అనిపించుకున్నాడు.

కార్టూన్ కదంబం



ధరలు పెరిగాయి కదా! ఇదే ఆఖరు సిగరెట్ డియర్!!
వీధి లైట్లు బదులు కొత్తగా మన గ్రామానికి టెలిఫోన్ సౌకర్యమట
సాధారణ బడ్జెట్ 2005–2006
సిమెంట్ ధర పెరిగింది కదా వచ్చే బడ్జెట్లో దీని సంగతి చూస్తా
ధరలు తగ్గాయని బంతి బదులు ఇది కొనిచ్చింది మమ్మీ, గేమ్స్ ఆడుకుంటున్నా



మనకు అన్నం పెట్టడానికి దళితవాడలో ఎవరూ మిగల్లేదు అందరూ వెళ్లిపోయారు కామ్రేడ్
వేంపెంటలో 8 మందిని నరికిన మావోయిస్టులు
మరోసారి ఖాళీ అయిన దళితవాడ
నారు



లాలూ ఎక్స్‌ప్రెస్
బడ్జెట్ రైలు బాగానే నడిపాడు ఈ రైలే పట్టాలు తప్పింది



మనిషి తాను సృష్టించిన మర మనుషుల (రోబో) చేతిలో బందీ అవుతున్నాడనేందుకు నిదర్శనం కొత్త తరం రోబోల రంగప్రవేశం. ఇంటి కాపలా నుండి వృద్ధుల ఆలనా పాలనా చూసి వివిధ సేవలందించే రోబోలు త్వరలోనే మన ముందుకు రానున్నాయి. ఇప్పటి వరకూ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే చూసిన అనేక రోబోల విన్యాసాలను మనిషి నిత్య జీవితానుభవంలోకి తీసుకువచ్చేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

"ఓ... రోబో"

నీ బాంచెన్ దొరో

వరప్రసాద్

పరిశ్రమల్లో రోబోల వినియోగం దశాబ్దాల కిందటే ప్రారంభమైనా ఇంటి పనుల్లో రోబోల వినియోగం ఇప్పుడిప్పుడే ప్రజాదరణ పొందుతోంది. వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్ మేరకు వివిధ గృహసంబంధమైన సేవలు అందించే రోబోలు మనకు దర్శనమివ్వనున్నాయి. ఇప్పటికే ఇంటిని శుభ్రం చేసే రోబోలను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన ఐరోబో కంపెనీ ఉత్పత్తులకు వస్తున్న విపరీతమైన డిమాండ్ వీటిపై మనుషులకు పెరుగుతున్న క్రేజ్‌ను తెలియచేస్తోంది. ఐరోబో కంపెనీ ఉత్పత్తి చేసిన హౌస్ క్లీనర్ రోబోలు గత ఏడాది రెండు లక్షల మేరకు అమ్ముడుపోయాయి. 1939లో ప్రాణం పోసుకున్న తొలి మరమనిషితో మనుషులకు నిత్యజీవితంలో విడదీయలేని సంబంధం ఏర్పడుతుందని రోబో ప్రియులు నాడే ఊహించారు. అన్ని రకాల ఇంటి పనులు చేసే రోబోలు అందుబాటులోకి రాగలవని నాడే జోస్యం చెప్పారు. వృద్ధులకు సాయం చేయటంతో పాటు వారి ఆరోగ్య స్థితిని వైద్యులకు తెలిపే రోబోలను ఇప్పుడు శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే కంప్యూటర్, ఇంటర్నెట్ మత్తులో పడిపోయిన యావత్ ప్రపంచాన్ని మానవజీవితాన్ని ఈ రోబోలు మరింత యాంత్రికం చేస్తున్నాయి. గత రెండేళ్లలో ఈ రోబోల అమ్మకాలు విపరీతంగా పెరిగినట్లు యునైటెడ్ నేషన్స్ ఎకనమిక్ కమిషన్ ఫర్ యూరప్ (యుఇసిఇ) ఇటీవల విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. రోబోలు మానవ జీవితంలోకి తొలిసారిగా బొమ్మల రూపంలోనే అడుగుపెట్టాయి. అయితే ఈ బొమ్మలను కంప్యూటర్‌తో అనుసంధానిస్తే చక్కటి సేవలందిస్తాయి. ఇందుకు తాజా ఉదాహరణ జపాన్‌కు చెందిన సోనీ సంస్థ తయారు చేసిన రోబో కుక్క బొమ్మ. ఈ బొమ్మను వైర్‌లెస్ నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తే మనం ఊరెళ్ళినపుడు మన ఇంటి కాపలా బాధ్యతను దిగ్విజయంగా నిర్వహిస్తుంది ఈ రోబోకుక్క. ఇక వృద్ధులు, రోగుల ఆలనా పాలనా చూసే రోబోలను కొరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మిత్సుభిషి, హోండా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. ఈ రోబోలు టీవీ ఆన్ చేయటం, టీ, ఫలహారాలు అందించటం వంటి సేవలను అందించటంతో పాటు అవసరమైతే డాక్టర్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని కూడా అందిస్తాయి. గృహాలలో పనిచేసేందుకు వీలుగా ఈ రోబోలను మానవాకృతిలో తయారు చేస్తున్నారు. ఇక హోండా, టొయోటా, మిత్సుభిషి వంటి కంపెనీలు కృత్రిమ మేథో సంపదతో పనిచేసే రోబోలను కూడా రంగప్రవేశం చేయించనున్నాయి. ఈ మరమనుషులు అందుబాటులోకి వస్తే చేతి దస్తూరీ అధారంగా ఉత్తరాలను వేరు చేయటం, రైలు, విమాన టికెట్లను కొనుగోలు చేయటం వంటి సేవలను కూడా అందిస్తాయి. ఇంకా చెప్పాలంటే నేటి తీరికేఉండని ప్రపంచంలో పరుగులు తీస్తున్న నేటి తరానికి చెప్పకుండానే వారి అవసరాలను కనిపెట్టి సేవలందించగల రోబోలు రంగ ప్రవేశం చేయనున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో ఎక్కువగా ఉపయోగిస్తున్న రోబోలు నలభై ఏళ్ళ క్రితమే రంగ ప్రవేశం చేశాయి.





ఈ మరమనుషుల సేవలను తొలిసారిగా కార్ల కంపెనీలు వినియోగించుకున్నాయి. 1961లో ఈ రంగంలో ప్రవేశించిన ఈ మర శ్రామికులు తాము మానవ శ్రామికులకంటె మెరుగైన సేవలందించగలమని నిరూపించుకున్నాయి. అలుపు, సొలుపు ఎరుగని ఈ రోబోలు, 24 గంటలు పనిచేసే ఈ రోబోలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది లక్షలకు పైగా పనిచేస్తున్నాయి. రెండేళ్ళ క్రితం రోబోల వినియోగంతో పోలిస్తే గత ఏడాది ఇది 29 శాతం పెరిగింది. 90వ దశకంలో ఈ ధరలు తగ్గి అందరికీ అందుబాటులోకి రావటంతో ఈ రోబోల వాడకం, గిరాకీ పెరిగాయి. ప్రస్తుతం జపాన్, జర్మనీ, ఇటలీ, తదితర దేశాల్లోని కార్ల తయారీ కంపెనీల్లో మానవ శ్రామికులు, రోబోల నిష్పత్తి 10:1 గా వుంది. ఒక్క పారిశ్రామిక రంగంలోనే కాదు వ్యవసాయరంగం, పాడి పరిశ్రమ తదితర రంగాల్లో సైతం ఈ రోబోలు విశిష్ట సేవలందిస్తున్నాయి. జపాన్ పారిశ్రామిక రంగంలో తొలిసారిగా 1969లో అల్టిమేట్ అనే రోబోను వినియోగించారు. కవాసాకి అనే భారీ పరిశ్రమల సంస్థ అభివృద్ధి చేసిన ఈ రోబో సృష్టికి 1962లో అమెరికాలో జరిగిన ఇండస్ట్రియల్ రోబో పరిశోధనలే మూలం.



రోబోల పుట్టుపూర్వోత్తరాలు

రోబో అన్న పదాన్ని తొలిసారిగా 1920లో చెక్ నాటక రచయిత ఉపయోగించారు. చెక్‌స్లోవేకియా భాషలోని "రోబటా" అన్న పదానికి అర్థం వెట్టి చాకిరీ చేసేవాడు అని. తరువాత 1939లో మానవాజ్ఞలకు అనుగుణంగా నడుచుకునే పెయింట్ స్ప్రే మెకానిజంను డివిల్బిస్ కంపెనీకి చెందిన విల్లార్డ్ పొల్లార్డ్, హారోల్డ్ రోజ్‌లండ్ అనే అమెరికన్‌లు రూపొందించారు. 1951లో ఫ్రాన్స్‌లో రేమండ్ గోయెర్ట్జ్ అనే శాస్త్రవేత్త అణువిద్యుత్ కమిషన్ కోసం స్వయం చలిత యానిమేషన్ అన్న పేరుతో కృత్రిమ హస్తాన్ని రూపొందించారు. 1960లో ఈ కృత్రిమ హస్తాన్ని కండెక్ కార్పొరేషన్ యానిమేట్ రోబో సిస్టమ్స్‌గా అభివృద్ధి చేసింది.



ఇంటి క్లీనర్ రోబో

1954లో జార్జి డెవోల్ తొలి ప్రోగ్రామబుల్ రోబోను రూపొందించారు. ఇదే సంవత్సరంలో అమెరికన్ మిషన్ అండ్ ఫౌండ్రీ (ఎఎమ్ఎఫ్) కార్పొరేషన్ సంస్థ వెర్సట్రాన్ అన్న పేరుతో మొదటి సిలిండ్రికల్ రోబోను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. దీనిని హారీ జాన్సన్, వెజికో మిలెన్‌కోవిక్ రూపొందించారు. 1967లో ఈ వెర్సట్రాన్ రోబోను జపాన్ దిగుమతి చేసుకుంది. ఇది ఆ దేశంలో అడుగు పెట్టిన తొలి విదేశీ రోబో కావటం విశేషం. యునిమేషన్‌ను జపాన్‌లో అధికారికంగా ఉత్పత్తి చేసేందుకు కవసాకి సంస్థకు 1968లో లైసెన్స్ లభించింది. 1970లో స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీకి చెందిన స్టాండర్డ్ ఆర్మ్ పేరుతో కృత్రిమ హస్తాన్ని రూపొందించారు. ఇప్పటికీ ఇది ఆ పేరుతోనే వివిధ పరిశ్రమలలో ఉపయోగింపబడుతుండటం విశేషం. 1968లో ఆక్టోపస్ టెంటకిల్ ఆకారంలో వున్న కృత్రిమ హస్తాన్ని మార్విన్ మిన్‌స్కీ రూపొందించారు. 1972లో మేజింజెర్-జెడ్ పేరుతో కొత్త తరం రోబో జపాన్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 1973లో జపాన్‌లోని వాసేదా యూనివర్శిటీకి చెందిన తకనిషి లేబరోటరీ "వాబోట్" పేరుతో తొలి మానవాకృతి రోబోను రూపొందించింది. ఇది నడిచేందుకు పనికివచ్చే రోబో కాకపోవటంతో ఇది అంతగా వినియోగంలోకి రాలేదు. 1975లో గోనగయ్ గ్రూప్‌కు చెందిన సంస్థ "గ్రనిడ్జర్" అనే పేరుతో రోబోను రూపొందించి మార్కెట్ లోకి ప్రవేశ పెట్టింది. తరువాత ఇదే "గోల్డ్‌రేక్" పేరుతో ప్రపంచ ప్రసిద్ధి చెందింది. 1979 జపాన్ సైన్స్ ఫిక్షన్ చరిత్రలో అతి ప్రధానమైన రోజు. 1980 నాటికి పారిశ్రామిక రోబోల వినియోగంలో జపాన్ ప్రపంచంలోనే అగ్ర గామిగా నిలిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ దేశం ఈ రంగంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే వుంది. 1986లో హోండా సంస్థ పి-ఓ పేరుతో మానవాకృతి రోబోను రూపొందించింది. ఈ రోబోకు ప్రయోగాత్మకంగా కాళ్ళను అమర్చి నడిచేట్టు చేశారు. 1993లో దీనిని పి-1 పేరుతో మరింత అభివృద్ధిపరచి పనులు నిర్వహించేందుకు రెండు కృత్రిమ హస్తాలను కూడా అమర్చారు. ఈ రోబోను 1996 నాటికి పి-2 పేరుతో మరింత అభివృద్ధిపరచి స్వయం నియంత్రిత శక్తిగా తయారు చేశారు.



గురుగ్రహంపై రోవర్ రోబో

మనుషులతో కలిసి అంతరిక్ష యానం

మరమనుషులు మనుషులతో కలిసి అతరిక్షయానంలో కూడా పాల్గొంటున్నాయి. ఈ ఏడాది వేసవిలో అంతరిక్ష వ్యోమగాముల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు హోస్టన్‌లోని నాసాకు చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌లో మనుషులు, మరమనుషులతో కొన్ని ప్రయోగాలను నిర్వహించింది. 'ఎక్స్‌ట్రా వెహిక్యులర్ యాక్టివిటీ స్క్వాడ్స్' అన్న పేరుతో నిర్వహించిన ఈ ప్రయోగాల్లో అంతరిక్ష నౌక నుంచి బయటికి వచ్చి సంచరించే వ్యోమగాములు, అంతరిక్ష నౌక లోపల వుండి పనిచేసే వ్యోమగాములకు సహకరించేందుకు డెక్స్‌టీరియస్ రోబోలు, టెలి-ఆపరేటింగ్ రోబోలు, ఫ్రీ ఫ్లయింగ్ రోబోలు, జెయింట్ క్రేన్ రోబోలను వినియోగించారు. ఈ పరీక్షలను నిర్వహించిన డా.రాబర్ట్ యాంబ్రోస్ జెఎస్‌సి ఇంజనీరింగ్ ఆటోమేషన్, రోబోటిక్స్, సిమ్యులేషన్ డివిజన్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. 1997లో నాసా సంస్థ అంగారక గ్రహంపైకి ప్రయోగించిన మార్స్ అంతరిక్ష నౌకలో రోవర్ రోబోను పరిశోధనల నిమిత్తం పంపారు. ఈ రోబో ఆ గ్రహంలో తాను ప్రయాణించిన ప్రతి అంగుళాన్ని వదలకుండా ఫొటోలు తీసి భూమికి పంపింది.

ఆస్పత్రులలో రోగుల సేవలో...

చికాగోలోని హైన్స్ విఎ ఆస్పత్రిలో

ప్రేమమయి...ఈ రోబోలు!



కొన్ని ఇంగ్లీషు సినిమాల్లో హీరోయిన్ పక్కనుండే రోబోలు ఆమెను ప్రేమిస్తున్నట్లు తమాషా కోస చిత్రీకరించడం మనం చూశాం. మన తెలుగు సినిమా 'ఘటోత్కజుడు'లో విలన్ చేతిలో తయారైన రోబో హీరోయిన్ రోజాను ప్రేమిస్తుంది. 'బోయిస్' సినిమాలో రోబో 'నాకొక గర్ల్ ఫ్రెండ్ కావాలి' అంటూ హీరోయిన్‌తో బ్రేక్ డ్యాన్స్ చేస్తుంది.

ఇటీవల ఆ సినీ ఊహలు నిజం కాబోతున్నాయేమో అన్నట్లుగా కొందరు శాస్త్రవేత్తలు అధునాతన రోబోలను తయారుచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్వీయ స్పందనల డిజిటల్ జీన్స్ గల రోబోలు మార్కెట్టులో వచ్చి మనల్ని ఆకర్షించబోతున్నాయి. ఇప్పటికే ఫుట్‌బాల్ ఆడే రోబోలను, సజీవ హృదయులకు ఓపెన్ హార్ట్ సర్జరీలు చేసే యంత్రహృదయులైన రోబోలను మనం చూశాం. ఇకపై రాగద్వేషాలను తమ చిప్స్‌లో నింపుకున్న "స్మాల్ వండర్ డేవిడ్ ఇన్ ఎ-ఒన్" తరహా రోబోలు మన మధ్యకు రాబోతున్నాయి. ప్రేమమయిగా, శృంగారపూరితంగా ప్రవర్తించే కృత్రిమ క్రోమోజోమ్‌లను కనుగొన్న సౌత్ కొరియా ప్రొఫెసర్ కిమ్ జాంగ్ హ్వాన్ ఈ తరహా రోబోలను తయారుచేశారని పత్రికలు పేర్కొంటున్నాయి. మానవ జన్యువు డియన్ఏ నుంచి గ్రహించిన కంప్యూటర్ కోడ్ ఆధారంగా ఇది సాధ్యమైందని ఇంటలిజెంట్ రోబో రీసెర్చ్ సెంటర్ అంటోంది.

('ఔట్ లుక్' పత్రిక సమాచారం ఆధారంగా...సండేడెస్క్)



ఈ రోబోలు చిన్న చిన్న పనులు చేస్తూ, ఆస్పత్రి సిబ్బందిలో మమేకమై రోగులకు సేవలందిస్తున్నాయి. ఈ ఆస్పత్రిలో ఒక "రోబో వీల్ చైర్" ఎవరి సాయం లేకుండానే ఒక గది నుండి మరో గదికి, ఒక అంతస్తు నుండి మరో అంతస్తుకి తిరగటం ఇక్కడి సందర్శకులకు సాధారణంగా కనిపించే దృశ్యం. అదే విధంగా ఆపరేషన్ థియేటర్స్‌లో వైద్యులకు సహాయకారిగా వుంటూ సేవలందిస్తున్నాయి.

ఇక బ్యాంకింగ్ రంగంలో ఈ రోబోలు విస్తృత సేవలందిస్తున్నాయి. 1990 వ దశకం నుంచి ప్రవేశపెట్టిన ఆర్థికసంస్కరణల నేపథ్యంలో దేశంలోని అన్ని బ్యాంకుల్లో ఆటోమేషన్ (యంత్రీకరణ) పెరిగింది. బ్యాంకుల్లో నోట్లు లెక్కించే మిషన్ల నుండి టెల్లర్ మిషన్ల వరకూ అనేక విశిష్టమైన యంత్రాలు రంగప్రవేశం చేశాయి. అదేవిధంగా టెలికమ్యూనికేషన్, విమానయానం వంటి సేవలను కూడా ఈ రోబోలు అందించనున్నాయి. ఇప్పటికే విమాన చోదకులకు అందుబాటులోకి వచ్చిన ఆటోమేటిక్ (రోబో) పైలట్ మరింత రూపాంతరం చెంది సమీప భవిష్యత్తులో యాంత్రిక పైలట్‌గా మన ముందుకు రానున్నాడు. దీని సాయంతో పైలట్ లేకుండానే విమానం నిర్ణీత కార్యక్రమం ప్రకారం నిర్ణీత మార్గంలో ప్రయాణీకులను తీసుకుని సురక్షితంగా తన గమ్యం చేరుకుంటుంది.

రోబో మానవా...

ఏమి నీ పరిణామం!

మొదటి తరం రోబోలకు ఉన్న విద్యుత్ సరఫరా, బాహ్య నియంత్రణా వ్యవస్థలు దీనికి అవసరం లేకుండా పోయాయి. స్వయం నియంత్రిత రోబోలు రంగ ప్రవేశం చేయటంతో కృత్రిమ మేధస్సు వినియోగం కూడా పెరిగింది. ఈ కృత్రిమ మేధస్సును ఉపయోగించి కేవలం కంటి చూపులను, నోటి మాటలను ఆజ్ఞలుగా గ్రహించి తక్షణం కార్యరూపంలో పెట్టే రోబోల నిర్మాణం జోరందుకుంది. 1999లో సోని సంస్థ కృత్రిమ జీవి రూపంలో వుండే రోబోను తయారు చేసింది. ఈ రోబో కృత్రిమ మేధస్సును వినియోగించుకోటం ద్వారా గృహసంబంధమైన పనులన్నింటిని అతి కచ్చితంగా నెరవేర్చేది. 2000 సంవత్సరంలో "అసిమో" పేరుతో రూపొందించిన అడ్వాన్స్‌డ్ రోబో ప్రోగ్రామ్‌ను హోండా సంస్థ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 1.6 మీటర్ల ఎత్తుండే ఈ రోబో మనుషులతో సంభాషించే తెలివితేటలను కలిగివుంది. సంవత్సరాల పరిశోధనా ఫలితంగా ఇప్పుడు మార్కెట్‌లో వున్న అసిమోలు వాణిజ్య



రోబో సెపియన్ పరిణామం ఊహా చిత్రం

కార్యకలాపాలు, కార్యాలయ నిర్వహణ వంటి వాటిని సునాయాసంగా నిర్వహిస్తూ మనుషులనే అధిగమించాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రోబోలను ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమల మొత్తం విలువ 5,600 కోట్ల డాలర్లని ఒక అంచనా. ఇది ఏటా ఏడు శాత వంతున వృద్ధి చెందుతోంది. వచ్చే మూడేళ్లలో ఈ గిరాకీ మరింత పెరగగలదని యుఎన్ ఇసిఇ అంచనా వేస్తోంది. ఇంటిని శుభ్రం చేసే క్లీనర్ రోబో వినియోగం 2006 నాటికి పది రెట్లు పెరుగుతుంది నిపుణులు భావిస్తున్నారు. కంప్యూటర్ పవర్ వినియోగ తగ్గటమే రోబోల విస్తృత వినియోగానికి కారణం అ కార్నెగి మెటన్ యూనివర్శిటీలోని ఇన్‌స్టిట్యూట్ ఆ రోబోటిక్స్‌కు చెందిన టాకియో కనాడే అంటున్నాడు ఈయన వివిధ అవసరాలకోసం అనేక రోబోలకు ప్రాణ పోశాడు. గతంతో పోలిస్తే సాఫ్ట్‌వేర్ వ్యయంతో పాట సెన్సర్ కెమెరాలు, చిప్‌ల వ్యయం తగ్గటంతో పాట సామర్థ్యం కూడా బాగా పెరిగింద టాకియో అన్నారు. దీనితో మనుషుల గుర్తు పట్టడం వంటి పనులను రోబోల సులభంగా నెరవేరుస్తున్నాయని ఆయ చెప్పారు. వె ఖ త్ ం వీ ం ద ఈ అత్యంతాధునిక పరిణామాన్ని ఏమందాం ఇది ఎటువైపుకి దారితీస్తుందో సామాజి శాస్త్రవేత్తలకు కూడా అంతుపట్టడంలేదు ఇంటి పనుల్లో ఈ రోబోల ప్రవేశ పనిమనుషుల వృత్తిని రద్దు చేస్తుంది మానవజాతి "హోమోసెపియన్స్" అని సైన్స్ నామం. అలా "రోబో సెపియన్స్ అనేస్థాయిలో మానవజీవితంలో మిళిత మవుతున్నాయి. ఒక్కొక్క మానవీయ గుణానికి ఒక్కో రోబో తయారౌతున్నా యంటున్నారు. ఇది మానవ సంబంధాల్లో ఎలాంటి మార్పులు కలుగజేస్తుందో కదా ప్రేయసీ, ప్రియుల స్థానంలోకి కూడా రోబోలు వస్తాయేమో! జీతాలడిగే, హక్కులడిగే శ్రామికవర్గం స్థానంలో రోబో శ్రామికులు వస్తే సామాజి ఉత్పత్తి, పంపిణీలు ఎలా ఉంటాయో కదా...

✤

కథ

పెళ్ళి కౌన్సిల్ !

"సరోజగారూ... ఈ రోజు మన ఆఫీసుక్లబ్ రూములో, యూనియన్ సమావేశముంది, మీరూ వస్తారు కదూ?". యూనియన్ సెక్రటరీ రావు మిస్ సరోజతో అన్నాడు.

"నాకు...నాకు పనుందండి. మీటింగ్‌కి రావడం కుదరదు. సారీ..."

ఆశ్చర్యపోలేదామె మాటలకు మిష్టర్ రావు. ఎందుకంటే ఆమె అలా అనడం అది మొదటిసారి కాదు. ఎప్పుడు మీటింగ్ పెట్టినా ఏదో వంకతో తప్పించుకుంటూనే వుంటుంది. అది మంచిపని కాదని ఆమెను హెచ్చరిస్తూనే వుంటారు యూనియన్ నాయకులు.

జి. రంగబాబు

మళ్లీ అదే ప్రయత్నంలో ఆమెకు నచ్చజెప్పసాగాడు మిష్టర్‌రావు. "అదికాదు సరోజగారూ, ఇది మనకూ, మన ఉద్యోగ భద్రతకూ సంబంధించిన విషయం, చాలాముఖ్యమైన సమావేశం.

"ఏమిటది?"

మన సంస్థను ప్రయివేటుపరం చెయ్యడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి. మన వేతన సవరణ విషయం ప్రభుత్వం పట్టించుకోవడమే లేదు సరికదా ఉన్న అడ్వాన్సులనూ, అలవెన్సులనూ కత్తిరించే పనికి పూనుకొంది.

స్టాఫ్ ఫార్ములా మార్చివేసి, దాని స్థానంలో సరికొత్త ఫార్ములాను ప్రవేశపెడతారంట. మన బ్రాంచి ఆఫీసులో ఇప్పటికే 'ఎక్సెస్‌స్టాఫ్' అని కొంతమందిని తగ్గించేస్తోంది. రిటైరైన స్థానాల్లోనూ, ట్రాన్స్‌ఫర్ అయిన ఖాళీలలోనూ కొత్తవాళ్లను నియమించడం లేదు.

పైగా పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ చేసి ఉన్న ఉద్యోగుల ఉద్యోగభద్రతకే ముప్పుతెస్తున్నారు."

"అవును. నాకూ తెలుసు, ఈ విషయాలన్నీ."

ఇటువంటి పరిస్థితుల్లో మనం ప్రభుత్వంతో పోరాడవలసిన నేపథ్యంలో ఈ మీటింగెట్టాం..." ఆగాడతను.

"ఈ పోరాటాలూ... సమ్మెలూ... ధర్నాలూ... వాకౌట్‌లు... ఇవన్నీ అర్థంలేనివని నా అభిప్రాయం. మనకెలాంటి గుర్తింపుకూడా లేని చిన్న యూనియన్ ప్రభుత్వవిధానాలను అడ్డుకోగలదా? ప్రభుత్వం విధించిన ఆంక్షలను

ఆపగలదా? నాకైతే నమ్మకంలేదు. అయినా మన ప్రభుత్వ రంగ సంస్థలను మన సంస్థతో సహా ప్రయివేటీకరణ చేయడమే సరైంది".

వింటున్న మిస్టర్‌రావు త్రుళ్లి పడ్డాడామె మాటలకు.

"ప్రయివేటీకరణను సమర్థిస్తున్నారా, మీరు!"

"ముమ్మాటికీ. ఎందుకంటే మన ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగభద్రతను అడ్డం పెట్టుకుని అందరూ పని ఎగవేసే వారే. మరి ప్రజల సర్వీసుకు భంగం కలిగే విధంగా ఉద్యోగులుంటే నేనేకాదు ప్రజలంతా కూడా ప్రయివేటీకరణనే సమర్థిస్తారు." గొప్ప విషయాన్ని కనిపెట్టిన దానిలా అతడివైపు చూస్తూ అంది.

"చాలా పొరబడ్డారు. ఈ విషయంలో మీకు తెలిసింది చాలా తక్కువని మీరు అంటున్న మాటల ద్వారానే తెలుస్తోంది సరోజగారూ... మీ అభిప్రాయం చాలా తప్పు. ప్రజలు ప్రయివేటీకరణను సమర్థించడంలేదు. సరికదా... ఈ ప్రభుత్వ నూతన ఆర్థిక విధానాలను, గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ విధానాలను తిప్పి కొడుతున్నారు. ప్రయివేటుపరం చేస్తే ఈ సంస్థలన్నీ లాభాలు సంపాదించుకుంటావేఁగానీ ప్రజలకు సేవలందించడంలో మాత్రం సున్నాయే.

ఇక... ఉద్యోగుల విషయానికొస్తే - ఏ ఉద్యోగయినా గట్టిగా మాట్లాడితే ఉద్యోగం ఊడిపోతుంది. ఏమైనా అడిగితే ఇంక్రిమెంటు కోసేస్తారు. హక్కులుండవు. పనిభారమేతప్ప సుఖముండదు. సమస్యలు తప్ప" అంటూ చెప్పుకుపోతున్నాడు యూనియన్ లీడర్‌రావు.

"ఏమో. నేను మాత్రం మీ అభిప్రాయంతో ఏకీభవించను. ఏ నూతన విధానమైనా, ఏ ఆర్థిక, పారిశ్రామిక సంస్కరణనైనా ప్రజల కోసమే, దేశాభ్యున్నతి కోసమేనేమో!".

"మీరెంత తెలివితక్కువగా, ఆలోచనా రహితంగా మాట్లాడుతున్నారు? ప్రభుత్వ విధానాలలోని లోపాలను గూర్చి మీకు సరైన అవగాహన లేదనుకుంటాను, ఉంటే మీరింత అన్యాయంగా మాట్లాడరు. అసలు విషయాలు తెలుసుకోవడానికీ, మీరీ సమావేశానికి రావాలి."

"సారీ... నాకు పనుంది. నేను రాలేను" నిష్కర్షగా అనేసి గిరుక్కున తిరిగి వెళ్లిపోయింది.

'ఇటువంటి వారికెంత చెప్పినా ప్రయోజనముండదు. రేపు ప్రయివేటీకరణ పేరిట ఈవిడ ఉద్యోగమే ఊడితే బాగా తెలిసొస్తుంది' అని మనసులోనే అనుకుని రావు ముందుకి సాగిపోయాడు.

సరోజ తన సీటు దగ్గిరకొచ్చేసరికి - ఆమె టేబుల్‌పైన ఒక ఉత్తరం కనిపించింది. 'బహుశా మధ్యాహ్నం టపాలలో వచ్చి ఉంటుంది.' అనుకుంటూ ఆ ఉత్తరాన్ని చేతుల్లోకి తీసికొని చించి చదవసాగింది.

"మిస్ సరోజ నమస్తే. నేను సుభాష్‌ను. కొన్ని నెలల క్రిందట మిమ్మల్ని పెళ్లిచూపులలో చూసి నా అభిప్రాయాన్ని చూచాయగా తెలియజేశాను. మీరు నచ్చారనీ, ప్రభుత్వరంగ సంస్థలో పని చేస్తున్న మీరూ, మీ ఉద్యోగమూ నచ్చాయనీ, అందువల్లనే నేను మిమ్మల్ని ఏమాత్రం కట్నం కోరకుండా వివాహం చేసుకోవడానికి ఒప్పుకున్నాననీ చెప్పాను. కాని కొద్ది రోజుల క్రితం... మీ సంస్థను ప్రయివేటుపరం చేస్తున్న విషయం పేపర్లో చదివి నేనీ ఉత్తరం రాస్తున్నాను.

నేను ఒక ప్రయివేటు సంస్థలో పని చేస్తున్న విషయం మీకు తెలిసిందే. నాకొచ్చే జీతం నాలుగంకెలదే అయినా మా సర్వీసు నిబంధనలు చాలా కఠినం. పనిగంటలెక్కువ. పనితీరు కూడా మరీ అంత సులభసాధ్యమూకాదు. వైట్ కాలర్ జాబూ కాదు. కష్టపడిపనిచేస్తూ, మాట్లాడకుండా వొళ్ళొంచి పనిచేస్తేనే అక్కడ ఉండగలం. పదినిముషాలు కాదుకదా... నిముషంపాటు కూడా రిలాక్స్ అవడానికి వీలుండదు. జీతం రాళ్లే తప్ప సుఖముండదు. ఎక్కువగా సెలవులూ వుండవు. పర్మీషన్‌లు ఇవ్వరు. కొలీగ్స్‌తో మనసువిప్పి మాట్లాడుకునే అవకాశాలూ మృగ్యం. కారణం... మాది ప్రయివేటు కంపెనీ కావడమే. లాభార్జనే వారి ధ్యేయం. అన్ని ప్రయివేటు సంస్థలలాగే వారిచ్చే జీతానికి రెట్టింపు పనిని ఉద్యోగుల నుండి ఆశించే సంస్థ.

సరోజగారూ ముఖ్యంగా మీకు

ఎవడోకొట్టిన కంటికి కనిపించని విధానాల దెబ్బ, వ్యక్తుల వ్యక్తిగత జీవితంపై కనిపించే దెబ్బగా సరోజ పెళ్ళి కాన్సిల్ అయ్యింది.
పెళ్ళి పెటాకులు చేసిన ప్రైవేటీకరణ దెబ్బకు, తనదికాని లోకంనుంచి కటిక వాస్తవాల నేలపై కొచ్చినట్లయ్యింది సరోజకు.

చెప్పేదేమిటంటే. ఈ మధ్యనే మెకానికల్‌సెక్షన్‌లో పనిచేసే సీనియర్ మెకానిక్ ఒకతను సుస్తీ చేసి రెండునెలలపాటు సెలవుపెడితే... అతనికి నోటీసుకూడా ఇవ్వకుండా పనిలోంచి తీసేశారు. అతడెంత మొత్తుకున్నా మేనేజిమెంట్ వినలేదు. అతడి సీనియారిటీ, సర్వీసు ఎందుకూ పనికి రాలేదు. మా సంస్థ అభివృద్ధికి తోడ్పడిన అతడి సర్వీసులను, నైపుణ్యాన్ని దేన్నీ పరిగణనలోకి తీసికోలేదు. అతనికి రావలసిన డబ్బేదో ముట్టజెప్పి బయటకు పంపేశారు.

గోల్డెన్ హ్యాండ్‌షేక్ పేరుతో డబ్బాశ చూపించి కొంతమంది ఉద్యోగులను పదవీకాలం పూర్తవకుండానే బలవంతంగా బయటకు పంపేశారు. ఏవేవో టాక్సులనీ, ఇన్సూరెన్స్‌లనీ రికవరీలు చూపించి స్వల్పమొత్తం వారి చేతుల్లో ఉంచి మోసం చేశారు. ఈ మోసాన్ని తట్టుకోలేని కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడితే మరికొంతమంది బాధ్యతలను మర్చిపోలేక అదే కంపెనీ బయట ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల లాంటివి నడుపుకుంటున్నారు. పూలమ్మిన చోటనే కట్టెలమ్ము కోవడం అంటే ఇదేనేమో. ఇన్ని మోసాలకూ, దగాలకూ పాల్పడినటువంటి ప్రయివేటుసంస్థలోనే నేనూ పనిచేస్తున్నాను.

రేపు నాకూ అదేగతి పట్టదన్న నమ్మకమేమిటి? కనుక నేను పెళ్లి చేసుకోబోయే అమ్మాయి అయినా ఖచ్చితంగా ప్రభుత్వరంగ సంస్థలో పనిచేసేది అయివుండాలన్న నా కోరిక మేరకు మీరు అన్ని విధాలా సరిపోయారప్పుడు. అందుకే కట్నంలేకపోయినా, మీరు మరీ అందగత్తె కాకపోయినా మిమ్మల్ని వివాహం చేసుకోవడానికి నేను సంసిద్ధతను వ్యక్తం చేశాను.

కానీ... ఇంతలో మీ సంస్థను కూడా ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్త వొచ్చేసరికి ఆలోచనలో పడ్డాను. ఈ రోజే ఒక నిర్ణయం కూడా తీసేసుకున్నాను.

మీకిలా రాస్తున్నందుకు బాధగానే వుంది. కానీ జీవితం అన్నిటికంటే విలువైంది కదా! మీరూ నాలాగే, ఉద్యోగ భద్రతా, స్థిరమూలేని ప్రయివేటుసంస్థల్లో జరిగే అన్యాయాలకూ, బాధలకూ గురి కావలసివొస్తుంది. నేనీ సంస్థనుండి బయట పడాలన్నా నా అంతట నేను ఆ పని చెయ్యలేను. ఎందుకంటే మరో ఉద్యోగం వస్తుందన్న నమ్మకం లేదు కనుక.

మీరైనా ప్రభుత్వరంగ ఉద్యోగిగా ఉంటారుకదా అనుకుంటే ఇలాగ అనుకోకుండా మీ సంస్థా ఎల్.పి.జి విధానాలకు బలికాబోతుంది.

అందుకే నేను మిమ్మల్ని వివాహం చేసుకునేందుకు ముందుకు రాలేకపోతున్నాను. మీకు క్షమాపణలు తెల్పుకుంటూ, మన వివాహం జరగదని తెలియజేస్తున్నాను. జరిగిన దాన్ని మీరు సహృదయంతో అర్థం చేసుకుంటారని ఆశిస్తూ సెలవు.

మీ వాడిని కాలేకపోతున్న సుభాష్).

ఆ ఉత్తరాన్ని అలాగే పట్టుకుని తన కుర్చీలో కూర్చుండిపోయింది సరోజ.

ఎవడోకొట్టిన కంటికి కనిపించని విధానాల దెబ్బ, వ్యక్తుల వ్యక్తిగత జీవితంపై కనిపించే దెబ్బగా సరోజ పెళ్ళి కాన్సిల్ అయ్యింది.

పెళ్ళి పెటాకులు చేసిన ప్రైవేటీకరణ దెబ్బకు, తనదికాని లోకంనుంచి కటిక వాస్తవాల నేలపై కొచ్చినట్లయ్యింది సరోజకు.

తప్పిపోయిన పెళ్ళికొడుకు రాసిన ఉత్తరం గాలికి టేబుల్‌పై నుంచి ఎగిరి డోర్ దగ్గరపడింది. దాన్నందుకోవడానికి డోర్ దగ్గరకెళ్ళిన సరోజకు ఆఫీస్‌క్లబ్ రూమ్‌లోకి కుర్చీలు చేరవేస్తున్న వారితోపాటు రావుగారు కనబడుతున్నారు. ✤

ఏమున్నది గర్వకారణం!

ముదిగంటి సుజాతారెడ్డి

మాలిని కొడుకును స్కూలు బస్సు ఎక్కించి వచ్చింది. పైకి తన ఫ్లాట్‌లోకి పోతూ మధ్యలో మా ఇంటికి వచ్చింది.

"ఆంటీ! ఏం చేస్తున్నారు. నాష్తా చాయ్‌లు అయినాయా?" అంది.

"చాయ్ అంటే తెలుసు కాని నాష్తా అంటే ఏమిటి మాలినీ!" అడిగాన్నేను.

'నాష్తా' ఉర్దూపదం ఆంటీ. నాష్తా అంటే బ్రేక్‌ఫాస్ట్ అని అర్థం. పొద్దున్నే తినే అల్పాహారంకు తెలుగులో ఏం పదం లేదు కాబట్టి ఇంగ్లీష్ పదమో, ఉర్దూపదమో బ్రేక్‌ఫాస్ట్ అని, టిఫిన్ అని, నాష్తా అని, అంటుంటాం!" అంది మాలిని.

"కూర్చో మాలినీ! తొందరేం లేదుకద! నా "నాష్తా పానీ" అన్నీ అయ్యాయి. కూర్చో!" అన్నాన్నేను. నా ఉర్దూపదప్రయోగానికి మాలిని కిలకిలా నవ్వింది.

"ఏమిటీ విశేషాలు?" అడిగాన్నేను మాలినిని.

"ఏం లేదు ఆంటీ!... మన ప్రధాన మంత్రిగాని, ముఖ్యమంత్రులుగాని విదేశాలకు పోయి వస్తే అక్కడున్న వింతలు విశేషాలు అభివృద్ధులు గురించి చెప్పి మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని అట్లాచేస్తాం ఇట్లాచేస్తాం. అది ప్రవేశపెడ్తాం, ఇది ప్రవేశపెడ్తాం అని అధికోత్సాహంతో మాట్లాడుతారెందుకు ఆంటీ!" అడిగింది మాలిని.

నేను చిరునవ్వు నవ్వి నిట్టూర్చాను.

"అది అంతే మాలిని. యాభై ఏండ్లకుపైగా జరుగుతున్న వింతే ఇది! ఇంకోటి ఏమిటంటె వీళ్ళు చూసివచ్చిన దేశాలు మనకన్నా బడుగు దేశాలు. కాని అవి మనకన్నా ముందే అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయి! అదొక వింత!" అన్నాన్నేను.

"నిజమే ఆంటీ! వున్న పనులను, వున్న పథకాలను బాగా అమలు చేయొచ్చు కదా! ఆ పనులను మధ్యలోనే వదిలేసి ఇంకో పథకం అంటారు. ఆ దేశంలో లాగా నాలుగేండ్లల్లో అంతా మార్చేస్తామంటారు! ఆ నాలుగేండ్లెందుకో నాకర్థం కాదు ఆంటీ!" అంది మాలిని అయోమయంగా నావైపు చూస్తూ.

"నాలుగేండ్ల మ్యాజిక్ సంఖ్య గురించి నువ్వేం అయోమయ పడొద్దు మాలినీ! ఏ ప్రభుత్వమైనా ఐదేండ్లు వుంటుంది కద! వాళ్ళు పదవిలోకి వచ్చి అటుఇటు నుసుగే సరికే ఓ ఏడు అవుతుంది. ఏడాది సర్కారు పూర్తయిందని సినిమా శతదినోత్సవంలాగా పండగలు జరుగుతాయి. ఇక ప్రతిపనిని, ప్రతి ప్రాజెక్టును, ప్రతి పథకాన్ని నాలుగేండ్లల్లో పూర్తి చేసేస్తాం అంటారు. అవి ఎట్లా అయినా పూర్తి కావు. పూర్తి కావు ఏమిటి మొదలే కావు. మళ్ళీ వాటిని పూర్తి చేసే బాధ్యత మా మీద వుందంటూ తిరిగి ఎలక్షన్లో ప్రచారం చేసుకొని అధికారంలోకి రావచ్చును!... ఇట్లా పన్నాగాలు పన్నడాలు చేస్తుంటాయి పార్టీలు! దాంతో కాలం గడిచి పోతుంటుంది! వెర్రి ఓటర్లు మళ్ళీ ఓట్లు వేస్తారు. ఎవ్వుడో మరీ విసిగిపోయినప్పుడో లేదా ప్రభుత్వోద్యోగులకు డ్యూటీభారాలు పెరిగి విసిగిపోయినప్పుడు ఓ ప్రభుత్వాన్ని దింపి మరో ప్రభుత్వాన్ని గద్దె మీదికి ఎక్కిస్తారు. అంతే!" అన్నాన్నేను. మాలిని నవ్వింది.



"కాని ఆంటి! అక్కడ కూడా పెద్ద చాయిస్ ఏం వుంది! అప్పన్న పోతె యాదన్న, యాదన్న పోతే అప్పన్న! దొందు దొందే? అన్నట్లుగా ఏం మారినా ఎక్కడేసిన గొంగళి అక్కడే!"

"అవును మాలినీ! ఈ మధ్య మరీ వందలవేల కోట్లల్లోనే డబ్బు కేటాయింపుల గురించి వింటున్నాం. మా పనిమనిషి ఐలమ్మ వుంది కద! వందలవేల కోట్లా! కోటి అంటె వెయ్యి రూపాయలా? అమ్మా! అని అడిగింది నన్ను నా పక్కనే వుండి టీవీ చూస్తూ! అంతే కోట్లను వేల లాగానే మాట్లాడేస్తున్నారు మరి! పైగా ఐలమ్మ అడిగింది, ఇంత డబ్బు ఎక్కడికి పోతుందమ్మా! పేదోల్లం మాకైతే అందుత లేదు. ఊర్లల్ల జరుగక పట్నాలు పట్టుక వచ్చినం. ఇవన్నీ అమలయితే మా బతుకులిట్లెందుకుంటయి!, అని ఏడ్చింది పాపం. ఐలమ్మ తాను ఊర్లో విడిచిపెట్టివచ్చిన ఇల్లు, చెల్లెలు జ్ఞాపకం వచ్చి వుంటాయి!" నా గొంతూ దీనంగా మారిపోయింది.

"ఏమో! ఆంటీ! అసెంబ్లీ, పార్లమెంటులో వీళ్ళను వాళ్ళు తిట్టటం, వాళ్ళను వీళ్ళు తిట్టటం, నిందారోపణలు, ప్రత్యారోపణలు... ఇదంతా చూస్తే ఆంటీ!... నాకు చిన్నప్పుడు ఊర్లో ఆడవాళ్ళ బజారెక్కి ఒకర్నొకరు తిట్టుకుంటూ పంచాయితి పెట్టుకోవటం గుర్తు వస్తుంది!" నవ్వింది మాలిని.

"ఆఁ... అంతే అవన్నీ వినలేక మనం చస్తుంటాం. చేసే పనులేం కన్పించవు. వేలకోట్లు అని మాటలు, చావులు చంపుకోవడాలు, రోడ్డుప్రమాదాల్లో దుర్మరణాలు, బ్యాంకుల దివాళాలు, ఫైనాన్స్ కంపెనీలు ఎత్తివేయటాలు, బీదప్రజల ఆక్రోశాలు తప్ప ఏం కన్పించటం లేదు వినిపించటం లేదు!" అన్నాన్నేను నిరాశామయంగా.

"ఏ చరిత్ర చూచినా
ఏమున్నది గర్వకారణం
పార్టీల చరిత్ర సమస్తం
పరస్పరారోపణాద్యోగం
బీభత్సరస ప్రధానం
పిశాచగణ సమవికారం
పార్టీల చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకుతినడం!"

చదివింది మాలిని

"ఏమిటి! మరో దేశచరిత్రను వ్రాస్తున్నావా? మాలినీ" చిరునవ్వు నవ్వాన్నేను. ✤

మేలు చేసిన మతిమరుపు

పెండెం జగదీశ్వర్



సీతమ్మగూడెంలో సుబ్బయ్య అనే వ్యాపారి వుండేవాడు. అతని కిరాణా దుకాణంలో రంగన్న గుమాస్తాగా పని చేసేవాడు. అతనికి మతిమరుపు ఎక్కువ. దానికితోడు పరధ్యానం కూడా. సుబ్బయ్య ఒక పని చెప్తే అతను ఇంకో పని చేసేవాడు. రోజుకొకసారైనా యజమానితో తిట్లు తినేవాడు. రంగన్న వల్ల సుబ్బయ్యకు తరచూ ఇబ్బందులు ఎదురయ్యేవి. అతణ్ణి పనిలో నుండి తీసేద్దామంటే ఇంకెవరూ దొరకడంలేదు. విధి లేక అతన్నే భరిస్తూ వస్తున్నాడు సుబ్బయ్య. రంగన్నకు కూడా సుబ్బయ్య దగ్గర పని చేయడం ఇష్టంలేదు. మతిమరుపు మూలంగా బయట ఎవరూ పని ఇవ్వకపోవడంతో గతిలేక సుబ్బయ్య దగ్గరే పని చేస్తున్నాడు.

సుబ్బయ్య ఒకసారి రంగన్నతో, "ఒరేయ్! లోపల ఎరుపు డబ్బాలో పుచ్చిపోయిన కందిపప్పు వుంది. దాన్ని బయట చెత్తకుప్పలో పారబోసిరా. అలాగే నల్లరంగు డబ్బాలో పంచదార వుంది. దాన్ని దుకాణంలోకి తీసుకురా" అని చెప్పి తన పనిలో నిమగ్నమయ్యాడు. 'అలాగే' అంటూ లోపలికి వెళ్లిన రంగన్న సుబ్బయ్య చెప్పింది మర్చిపోయాడు. పంచదారను చెత్తకుప్పలో పారబోసి, పుచ్చిపోయిన కందిపప్పు డబ్బా తెచ్చి సుబ్బయ్య ముందుంచాడు. జరిగింది అర్థం చేసుకున్న సుబ్బయ్య, "బంగారంలాంటి పంచదారను నేలపాలు చేశావు గదరా తెలివితక్కువ దద్దమ్మ" అని నానాతిట్లు తిట్టి, నెత్తీ నోరూ బాదుకున్నాడు.

మరోసారి రంగన్నను వెంకటాపురం వెళ్లి ఆంజనేయులు అనే వ్యక్తి దగ్గర తనకు రావలసిన బాకీ వసూలు చేసుకురమ్మని పంపాడు సుబ్బయ్య. పొద్దుననగా వెళ్లిన రంగన్న సాయంత్రానికి తిరిగొచ్చాడు.

"ఏరా... ఆంజనేయులు బాకీ తీర్చాడా?" అని అడిగాడు సుబ్బయ్య. "బాకీ ఏంటి? నన్ను వెంకటాపురంలోని ఆంజనేయస్వామి గుడికెళ్లి రమ్మన్నారుగా! ఇదిగో ప్రసాదం" అంటూ కొబ్బరి ముక్కల్ని సుబ్బయ్య చేతిలో పెట్టాడు రంగన్న. దాంతో ఆయనకు చిర్రెత్తుకొచ్చింది.

"నీ పరధ్యానం బొందెట్టా. నేనొకటి చెప్తే నువ్వొకటి చేసుకొచ్చావు గదరా...." అంటూ చెడామడా తిట్టాడు. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచాయి.

సుబ్బయ్యకు వ్యాపారంలో మంచి లాభాలు వస్తున్నాయి. దుకాణాన్ని పెద్దది చేయాలనుకున్నాడు. పెట్టుబడి కోసం అప్పటిదాకా సంపాదించిన సొమ్ముతోపాటు భార్య నగలు కూడా అమ్మి డబ్బు పోగు చేశాడు. కొంతమంది దగ్గర పెద్ద మొత్తంలో అప్పు కూడా తీసుకున్నాడు.

ఓ రోజు పట్నం వెళ్లి సరుకులు కొనుగోలు చేశాడు. వాటిని లారీలో నింపుకుని సాయంత్రానికి ఊరికి చేరుకున్నాడు. అప్పుడే సుబ్బయ్య భార్యకు హఠాత్తుగా కడుపులో నొప్పి మొదలయ్యింది. వచ్చీరాగానే విషయం తెలుసుకున్న సుబ్బయ్య రంగన్నతో, "నా భార్యను పట్నంలో డాక్టరుకు చూపించుకుని రేపు ఉదయానికల్లా తిరిగొస్తాను. లారీలో వున్న సరుకుల్ని జాగ్రత్తగా గోదాములో దించు" అని చెప్పి ఆదరాబాదరాగా భార్యతో పట్నం వెళ్లిపోయాడు.

పరధ్యానంలో వున్న రంగన్న సరుకుల దుకాణంలోనే దించమన్నాడనుకున్నా దుకాణమంతా కిక్కిరిసిపోయేలా సరుకు నింపి తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు రోజు రాత్రి గోదాములో పెద్ద అగ్ని ప్రమా సంభవించింది. అందులో వున్న కొద్దిపా సరుకంతా కాలి బూడిదయ్యింది. తెల్లవారి సుబ్బయ్య తిరిగొచ్చాడు. జరిగిన ప్రమా తెలుసుకున్నాడు.

రంగన్నతో, "ఇంతకాలం నీ మతిమరు పరధ్యానం వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డా దానివల్ల మేలు జరుగుతుందని కలలోనై ఊహించలేదు. నేను చెప్పినట్లుగా సరుకు గోదాములో దించి వుంటే జీవితం కోలుకోలేనంతగా నష్టపోయేవాడిని. మతిమరుపు ఇవాళ నా పాలిట వరమైం అన్నాడు. ఆ తర్వాత రంగన్నకు జీతం పెం శాశ్వతంగా తన దగ్గరే వుంచుకున్నా సుబ్బయ్య.



చిన్నారి చిత్రకారులు



ఎన్.శ్వేత, 5వ తరగతి, లయోలా పబ్లిక్ స్కూల్, పేరమ్ బజార్, మార్కాపూర్, ప్రకాశం.



కె.శ్రీ తన్మయ, 2వ తరగతి, గుంటూరు-2



పి.రుషికేష్, 4వ తరగతి, ఎస్ఆర్కె.హైస్కూల్, ఎన్టిఆర్ నగర్, నెల్లూర్.





వి'చిత్రం'

చిట్టి పొట్టి చిన్నారులూ... వచ్చేశారా! అయినా మీరు రాకపోతే సందడే వుండదర్రా! ఈ వారం వి'చిత్రం' ఎంటా అని మీరు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తారని మాకు తెలుసులే. పైన ఒక బొమ్మ వుందికదా. అందులో మీకు ఏమేం కనిపిస్తున్నాయి. బాగా చూసి చెప్పండి. 'ఆ... అది బాగా మంచు ప్రాంతం. చుట్టూ కొండలు, పెద్ద పెద్ద వృక్షాలు వున్నట్టున్నాయి. ఒక చెట్టు పడిపోయి వుంది. దాని మీద ఒక నక్క కూర్చుని వుంది. అది దేన్ని గురించో ఆలోచిస్తోంది' అని చెప్తున్నారు కొందరు నేస్తాలు. కానీ ఎదురుగా వున్నాకూడా ఒకదాన్ని మీరు పసిగట్టలేకపోయారు. దాన్నే నక్క పరిశీలిస్తోంది. ఎంత బుర్రబద్దలు కొట్టుకుని ఆలోచించినా అదేంటో తెలీడంలేదా? మరైతే మమ్మల్నే చెప్పమంటారా! అయితే వెంటనే ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా సమాధానం చదివేసెయ్యండి.

జవాబు

పాపం. ఆ నక్కకు గురి చూసి బాణం వేశాడు ఓ వేటగాడు. కానీ దాని నుంచి నక్క తప్పించుకుంది. అయితేనేం దాని పక్కనే మంచులో దిగబడిన బాణాన్ని నక్క భయంభయంగా చూస్తోంది. ఇప్పుడు కనిపించిందా బాణం. లేదా! అయ్యో నేస్తాలూ! నక్క ఎడమకాలి దగ్గరే వుందది. ఊ... ఇప్పుడు ఓకేనా! చూశారా. మన కళ్ల ఎదుట వున్నదాన్నే ఎలా కనిపెట్టలేకపోయామో. ఈ గొప్పతనం అంతా ఆర్టిస్టు అంకుల్‌దే. మరి మనందరం కలసిచప్పట్లు చరిచి ఆయనను అభినందిద్దామా!



*

ఆ ఇద్దరు ఎవరు?



ఇవాళ మిమ్మల్ని ఒక చిన్న ప్రశ్న వేద్దామనుకుంటున్నాం. మన్ను, మిన్ను ఒకే తల్లి బిడ్డలు. విశేషమేంటంటే... వీరిద్దరూ ఒకే సంవత్సరంలో, ఒకే రోజు, ఓకేసారి పుట్టారు. ఈ వివరాలన్నీ చెప్పడం పూర్తి కాకముందే వాళ్లిద్దరూ కవలపిల్లలు అనుకుంటున్నారు కదూ. కానీ కాదు. మరి వారెవరు? (సమాధానం వచ్చేవారం)

ఫొటో ఎవరిదంటే...

ఏంటర్రా! అలా బిక్క మొహాలు వేశారు. ఇంకా తెలీలేదా! అర్రే పిల్లలూ... ఫొటోలో వున్న అతని తండ్రి మా నాన్నకు కొడుకు. అంటే... ఆ ఫొటోలో వున్నది మా అబ్బాయే. నేను చూస్తున్నది మా అబ్బాయి ఫొటోనే. సరిపోయిందా. మరయితే ఇదే ప్రశ్నను మీ ఫ్రెండ్సను అడిగి చూడండి.



(గతవారపు జవాబు) *

ురి వీరి గుమ్మడిపండు...

ేరి పేరేమి?





హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో మీకు తెలుసా? అయినా ఈయన తెలియని వారు ఎవరుంటారులే. మరైతే వెంటనే ఆయన పేరేంటో కార్డు మీద రాసి పంపండి. సరైన సమాధానమైతే మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. ఓకేనా. ఈ పని ఇవాళే ఇప్పుడే చెయ్యాలని తెలుసుకదా.

మరి మా చిరునామా: **వీరి వీరి గుమ్మడిపండు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.

సరైన సమాధానాలు రాసినవారు

ఎస్.సంధ్య, బాలెంల. ఎ.హేమంత్ (9), దామరమడుగు. హెచ్.రమేష్‌నాయక్ (9),
్యపేట. బి.రజిత (10), రంగపేట. జి.శివకుమార్ (7), మాటూరు. కె.నాగనీరజ (8), తూబాడు.
బాకృష్ణ (9), నక్కబొక్కలపాడు. కె.రాజశేఖర్ (10), వెంకటాపురం. బి.స్వామి, బి.శ్రీను
, బి.దేవేందర్, భీమ్లానాయక్ తండ. ఎస్.శ్రీకర్ (6), కాచిగూడ. టి.రమ్య (9), పాల్వంచ.
ోక్ (6), వెంపటి. ఎస్.శ్రీమన్నారాయణ, ఎం.శివ దుర్గాప్రసాద్ (8), పిఠాపురం. టి.దినేష్
ఉప్పగుండూరు. కె.శరత్‌కుమార్ (9), వెల్దండ.డి.నాని (10), గన్నవరం. కె.శ్రావణి (7),
ాసి, పి.సత్యశ్రీ (7), రాజమండ్రి. సి.గాల్‌రెడ్డి, సి.కౌసల్య, ఎదుల. జి.తేజ (6), జి.కృష్ణయ్య,
ురావతి, వనపర్తి. ఎన్.రమేష్ (10), మిర్యాలగూడ. ఎ.ప్రవీణ్‌రాజు (8), చందోలు.
సయ్య (4), వై.పాలెం. ఎం.శ్రీనివాసగౌడ్ (8), కమలాపురం. ఆర్.రవిచంద్రకుమార్
, పెద్దాపురం. కటారి శివాజీ (7), వజ్జిరెడ్డిపాలెం, ప్రకాశం. ఆర్.కిష్టయ్య (10),
రణ్ , ఆర్.ఆంజనేయులు, (9), అమన్‌గల్, మహబూబ్‌నగర్. ఎమ్.పెద్దిరాజు
చక్కపల్లి, విశాఖ. కె.శ్రీఅనూహ్య (6), గుంటూరు. జి.నాగరాజు (9), మధురనగర్.
పవన్‌కుమార్. యు.నాగరాజు, యు. రామాంజనేయులు (6), కల్లుకుంట.
ల్‌కుమార్ (6), ఆదోని. ఎ.సాహిత్యలోహిత (3), శరత్‌చంద్ర(1),
ొల్లు. కె.సురేష్‌లాల్ (8), కె.యాదయ్య (9), జె.వెంకట్రాములు
మహబూబ్‌నగర్. కె.రాజీవ్‌గాంధీ (9), రొంపిమళ్ల, ఖమ్మం.
యాంక, వైరా. వి.రాజావంశీధర్ (7), వి.సౌజన్య (5),
ని. పి.జయశ్రీ (7), చిలకలూరిపేట.



తకారప్పు జవాబు:

ంద్రశేఖర్ ఆజాద్

రంగులు పులిమేద్దాం!

వక్కన
లో ముగ్గురు
ున్నారు. ఒకరు
క్కా వలతో
లను పట్టు కోవాలని
చూస్తుంటే...
రు ఏకంగా
ోక చిలుకలనే
కోబోతున్నారు.
కరేమో బుద్ధిగా
కు నీళ్లు పోస్తున్నారు.
ఈ బొమ్మలన్నిటికీ
అద్దితే వుంటుందీ...
పోతుంది. మరి.
క్కా క్రేయాన్లు తీసి
ట్టండి.



పేపర్ పువ్వు



హాయ్ చిన్నారులూ.. ఈ వారం మీ ముందుకు పేపర్ పువ్వు వచ్చిందర్రా! ఇవాళ మనం చెప్పకోబోయేది దాని గురించే.

అన్నట్టు కాగితపు పువ్వు చెయ్యడానికి **ఏమేం కావాలంటే...** నోట్‌బుక్ అట్ట, పల్చటి రంగు రంగుల కాగితాలు, కత్తెర, పెన్సిల్, గమ్.

ఎలా చెయ్యాలంటే...

✠ ముందు పల్చటి రంగు కాగితాలను తీసుకోవాలి. వాటిమీద మీ చేతిని పెట్టండి. దాని చుట్టూ పెన్సిల్‌తో గియ్యండి.

✠ తర్వాత చెయ్యి తీసి చూస్తే మీ చేతి ముద్ర కనిపిస్తుంది. వాటిని కత్తెరతో కత్తిరించుకోవాలి. ఇలాంటి ముద్రలు కనీసం 20 కావాలి.

✠ ఇప్పుడు నోట్ బుక్ అట్ట తీసుకుని గుండ్రంగా కత్తిరించుకోండి.

✠ దాని మీద మీ చేతి ముద్రలు పెట్టి అతికించాలి. ముందుగా అట్ట చుట్టూ అంటించాలి. అచ్చంగా మూడవ బొమ్మలో లాగా అన్నమాట.

✠ తర్వాత మరో రంగు చేతిముద్రలు తీసుకుని మరో వరస అతికించండి.

✠ తర్వాత వేరే రంగు చేతి ముద్రలు తీసుకుని వాటిమీద నీట్‌గా అంటించండి. దీంతో మీరు చేతి ముద్రలను మూడు సార్లు అతికించినట్టన్నమాట.

✠ చివరిగా నిండు రంగు కాగితాన్ని గుండ్రంగా కత్తిరించి అన్నిటికంటే పైన అతికించాలి. అంతే పేపర్ పువ్వు తాయరైనట్టే. ఇలాంటి పువ్వును గోడమీద అతికిస్తే భలేగా వుంటుందిలే.

పేపర్ బొమ్మలు చెయ్యడం మీకూ వచ్చా?

ఫ్రెండ్స్! మీకు వారం వారం పేపర్‌తో బొమ్మలు చెయ్యడం నేర్పిస్తున్నాం కదా. ఇలాంటివి చెయ్యడం మీకూ వచ్చేవుంటుంది. కార్డుమీద రాసి పంపిస్తే ఎంచక్కా మీ పే తరగతి, ఊరుతో సహా ప్రచురిస్తాం.

మా చిరునామా: **పేపర్ బొమ్మలు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాదు.



రంగుల జీవితా

మూడు అంతస్తుల భవనం.

సున్నాలు వేసి నాలుగైదు సంవత్సరాలు దాటినట్లుగా వెలిసిపోయి ఉంది. కొత్తగా నిర్మించిన భవనం అయినప్పటికీ ఎప్పుడో కట్టినట్లుగా కనిపిస్తోంది.

కుంజుమణి రిక్షాలో దిగింది.

తనతో తీసుకువచ్చిన పెయిటింగ్ డబ్బాలను కిందకు తానే దించుకుంది. తర్వాత నెమ్మదిగా హ్యాండ్‌బ్యాగ్‌లోంచి పదిరూపాయల కాగితం తీసి రిక్షావాడికి అందించింది.

తర్వాత చుట్టూ పరికించి చూసింది.

పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వ

అప్పటికే సిద్ధంగా ఉన్న నాయరు, పెరుమాళ్ ఇద్దరూ దగ్గరికి వచ్చారు. పని ప్రారంభం అయిందా అని కళ్లతోనే ప్రశ్నించింది.

"మొత్తం ఇల్లంతా శుభ్రం చేశాం... పెయింటింగులు వేసిన ప్రాంతంలో చెత్తా చెదారాలు తీయాలి. ఇంక పనిని ప్రారంభించడమే!" పెరుమాళ్ చెప్పాడు.

కుంజుమణి బిల్డింగ్ చుట్టు ఒకసారి తిరిగి అంతా పరిశీలించి చూసింది. తర్వాత మెయిన్‌గేట్‌లోంచి ఇంటిలోకి ప్రవేశించింది. "పని ఈరోజే మొదలుపెడతాం. రెండు రోజుల్లో పూర్తవుతుంది. సున్నాలు, పెయింటింగ్‌లు కొనుగోలుకు అడ్వాన్సు కావాలి!" అని అడిగింది.

ఇంటి యజమాని కుంజుమణిని తేరిపార చూశాడు.

"నువ్వేనా పెయింటింగ్ చేసేది? మరెవరైనా వస్తున్నారా?" అని ప్రశ్నించాడు ఇంటి యజమాని పుంజుమెన్.

"నేనే ఏం... పెయింటింగ్‌లు వేసేటప్పుడు మాట్లాడటానికి వచ్చాను కదా? ఎంత మొత్తానికి వేయాలన్నది మాట్లాడుకున్నాం కదా?" కుంజుమణి టకటక మాట్లాడటంతో పుంజుమెన్ ఏమీ జవాబివ్వలేకపోయాడు.

"అవునవును... బిల్డింగ్ అంతటికీ పెయింటింగ్ వేయడానికి మాట్లాడుకున్నాం కదా?" తనలో తనే మాట్లాడుకున్నట్లు అంటూ... "అడ్వాన్సు ఎంత కావాలి?" అని అడిగాడు.

"ఈరోజు మొత్తం గోడలన్నీ శుభ్రం చేయడం జరిగింది. పెయింటింగ్ పనిని కూడా మొదలు పెడుతున్నాం. మీరు చెప్పిన ప్రకారం మూడురంగుల పెయింటింగ్ డబ్బాలు కొన్నాను. ముందుగా వెయ్యి రూపాయలివ్వండి సరిపోతుంది. తర్వాత పని మొదలై కొంత జరిగిన తర్వాత అవసరమైతే మిగిలిన సొమ్మని ఇద్దురుగాని!" అంది.

పుంజుమెన్ లోపలికి వెళ్లి వెయ్యిరూపాయలు తీసుకువచ్చి కుంజుమణి చేతిలో పెట్టాడు. "అనుకున్న విధంగా పని పూర్తి చేయాలి. ఏం తేడాలు రాకూడదు..." అన్నాడు.

"అయిదేళ్లుగా పెయింటింగ్ ఫీల్డులో ఉన్నాం. ఎవరి వద్దా మాట పడలేదు. నమ్మకమే పెట్టుబడిగా ఈ యూనిట్ నడుపుతున్నాను. నేను ఎంత కచ్చితంగా ఉంటానో నా వద్ద పనిచేసే వర్కర్లు కూడా అదేవిధంగా ఉంటారు. పనిలో మీకు ఎటువంటి డోకా ఉండదు." అని డబ్బుని అందుకుని ఇంటి వెలుపలికి వచ్చింది.

బైట కుర్రవాళ్లు పనులు చేస్తున్నారు.

వారికి పెయింటింగ్ చేయవలసిన పనులను అప్పగించింది. గచ్చులు శుభ్రం చేసి కడగడానికి మరో ఇద్దరు పనివాళ్లను కుదుర్చుకుంది.

ఎత్తయిన ఆ భవంతి అంతా పెయింటింగ్ చేయడానికి కర్రలు, తాడు సహాయంతో నిచ్చెన మాదిరిగా తయారైన ప్రాంతానికి కుంజుమణి చేరుకుంది. చీరపైన పెయింటింగ్ మరకలు పడకుండా ఎప్పుడూ ఉపయోగించే నల్ల చుడీదార్ వేసుకుంది.

తర్వాత చకచక పనిలో నిమగ్నమైపోయింది.

* * *

కేరళ రాష్ట్రం త్రిస్సూర్ పట్టణానికి సమీపంలో ఉన్న కొడుక్కల్లికి గ్రామానికి చెందిన కుంజుమణి చిన్నతనం నుంచి చిత్రలేఖనం, పెయింటింగులు అంటే ఎంతో ఆసక్తి చూపించేది. పత్రికల్లో గీతలతో ఉన్న బొమ్మలకు రకరకాల రంగులను అద్దేది. ఈ ఆసక్తి క్రమంగా ఆమె జీవనోపాధికి మార్గాన్ని చూపింది.

పేదరికం కారణంగా అసలు చదువుకోలేదు.

కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు... పూట గడవని దయనీయ పరిస్థితులు ఆమెను చిన్నతనంలోనే కుంగదీసాయి. తొమ్మిదిమంది సంతానంలో ఆమె రెండవవ్యక్తి. అంతపెద్ద కుటుంబంలో అందరినీ చదివించాలంటే చాలా కష్టమైన పని. అందువల్లే కుంజుమణి పాఠశాల మొహం చూడలేదు.

కుటుంబంలో అంతమందిని పోషించడం ఆమె తల్లిదండ్రులకు ఎంతో భారం అనిపించింది. ఆడపిల్ల అంటే గుండెలపై కుంపటిగా చాలామంది భావిస్తుంటారు. ఎంత తొందరగా పెళ్లిచేసి అత్తవారింటికి పంపేయాలా అని తల్లిదండ్రులు ఆలోచనలు చేశారు.

ఆ ఆలోచనకి అనుగుణంగా కుంజుమణికి 18 సంవత్సరాల వయసురాగానే వివాహం చేశారు. ఏరికోరి పెళ్లి కొడుకుని వెతికినప్పటికీ ఫలి
లేకపోయింది. ఆమె వైవాహిక జీవితం అయిదే
మాత్రమే కొనసాగింది.

తర్వాత ఆమె మళ్లీ ఒంటరిదైపోయింది.

ఒంటరితనం వల్ల మొదట ఎంతో నిరాశ చెంది

తర్వాత క్రమక్రమంగా మనసును స్థిమి
పరచుకుని భవననిర్మాణ కూలిగా పనికి కుదిరిం
కాంట్రాక్టు పనులు చేసేవ్యక్తి ప్రతిరోజూ ఆమెకు క
చూపించేవాడు. అతను ఒప్పుకున్న నిర్మాణపనుల
తనవద్ద నున్న కూలీలతో చేయించేవాడు. అతని
నిరంతరం పని లభించడంతో అక్కడే ఉండిపోయిం
గ్రామంలో ఉన్న జంక్షన్‌కు రోజూ ఉదయం ఎనిమి
గంటలకు చేరుకుంటే కాంట్రాక్టరు తాను ఎక
పనిచేస్తుంటే తన కూలీలను అక్కడికే తీసుకునిపోయే

రోజుకు యాభై రూపాయలు తక్కువ కాకుం
కూలి లభించేది. దాంతో జీవనాన్ని నెట్టుకుని వచ్చే

ఆ సమయంలో భవన నిర్మాణాలు పూర్తయి
తర్వాత ఆ ఇళ్లకు రంగులు వేయడం, సున్నా
వేయడం అలంకరణ చేయడం వంటి పనులు చేయ
కష్టంగా ఉండేది. ఇల్లు పూర్తిచేసి యజమానుల
అప్పగించడం వరకే వీరిపని. తర్వాత అలంకర
చేయడానికి ఇంటి యజమానులు తమ ఏర్పాట్లు తా
చేసుకునేవారు. ఆ పనులు చేయడానికి ప్రత్యేకం
ఎవరూ లేకపోవడం వల్ల ఇంటి యజమానులు ఇబ్బ
పడుతున్న విషయాన్ని కుంజుమణి గమనించింది.

అటువంటి పనులు తాను ఎందు
ఆసక్తిని మరోసారి గుర్తుకు తెచ్చుకుంది.

తను పనిచేసే కాంట్రాక్టరు ఇం

నిర్మాణాన్ని పూర్తి చేసి అప్పగించిన తర్వాత, ఆ ఇంటి యజమానిని కుంజుమణి కలిసింది. సున్నాలు వేయడం, రంగులతో అలంకరించడం చేస్తానని చెప్పడంతో ఆ యజమాని ఆనందంతో అంగీకరించాడు. వెంటనే పనులను ప్రారంభించమని కూడా పురమాయించాడు.

కుంజుమణి తనకు సహాయకులుగా ఇద్దరు కుర్రవాళ్లను రోజుకూలికి కుదుర్చుకుంది. ఇంటికి అవసరమైన రంగులను కొనుగోలు చేసింది. తర్వాత పనిని ప్రారంభించి రెండురోజుల్లో పూర్తి చేసింది.

నిర్మాణం పూర్తయిన తర్వాత ఉన్న ఆకారం పూర్తిగా మారిపోయింది. రెండుమూడు రంగులను ఉపయోగించడంతో ఆ భవంతికి కొత్త అందం వచ్చింది. చూడటానికి ఆకర్షణీయంగా, ఎవరిది ఈ ఇల్లు అనిపించేలా తయారైంది.

అందంగా తయారైన తన ఇంటిని చూసి ఆ యజమాని కూడా ఎంతో ఆశ్చర్యపోయాడు. ఆ ప్రాంతంలో రంగులు వేసేవారికి కళాత్మకత లేకపోవడం కూడా ఈ గొప్పతనానికి మరింత గుర్తింపు తెచ్చిపెట్టింది. ముందు అనుకున్న రేటుకన్నా నాలుగువందల రూపాయలు అదనంగా చెల్లించాడు.

ఈ సంఘటన కుంజుమణి ఆలోచనల్లో మార్పుతెచ్చింది.

అంతవరకూ భవన నిర్మాణ కూలిగా ఉన్న తనకు రాని గుర్తింపు ఒక్కసారి రావడంతో ఆశ్చర్యపోయింది. ఎవరో కాంట్రాక్టరు వద్ద రోజుకూలి కోసం దేవురించేకన్నా తన స్వంతంగా చేసే పని ఎంతో తృప్తినిస్తుందని అనుకుంది. ఈ తృప్తి కోసం ఏమైనా చేయాలని అనుకుంది.

పెయింటింగు పనులు చేయడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. అందులో ఒక వ్యక్తి చుట్టుపక్కల తిరిగి నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల యజమానులను సంప్రదించి పెయింటింగ్ ఆర్డర్లు సంపాదిస్తుంటాడు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే కాంట్రాక్టర్లతో పరిచయాలు ఏర్పరచుకుని వారు చేస్తున్న ఇళ్లకు సంబంధించి పెయింటింగు, రంగులు వేయడం వంటి పనులను తీసుకునేవారు.

రంగులు వేయడంలో అందె వేసిన చెయ్యిగా కుంజుమణికి ఆ ప్రాంతంలో పేరు రావడంతో పెయింటింగు ఆర్డర్లు ఆమెకే వచ్చేవి. ఏ రోజూ పనిలేకుండా ఉండకుండా మొత్తం పనులను వరుస ప్రకారం సమకూర్చేది. ఒక ఇంటి పని పూర్తయితే మరో ఇల్లు రెడీగా ఉండే విధంగా ఏర్పాట్లు చేసేది. ఇందువల్ల కుంజుమణికి, ఆమె బృందానికి ప్రతిరోజూ పని దొరికేది.

ఈ పనులన్నీ కాంట్రాక్టు పద్ధతిలో జరుగుతుండేవి.

తన దగ్గరున్న పనివారికి తానే రోజు కూలిగా సొమ్ము చెల్లించేది. పని పూర్తయిన తర్వాత వచ్చిన సొమ్మును తనతో ఉంచుకునేది. దీంతో ఆమెకు మంచి వెసులుబాటు కలిగినట్లయింది.

తాను గృహనిర్మాణ పనులకు కూలిగా పని చేసిన కాంట్రాక్టర్లు కుంజుమణికి పెయింటింగ్ పనులను అప్పగించేవారు. నెలకు ఇరవైరోజులకు తక్కువ కాకుండా పనులు లభించడం వల్ల ఆర్థికంగా ఎంతో వెసులుబాటు లభించినట్లయింది.

ముందు సాధారణమైన గృహాలకు మాత్రమే పెయింటింగ్‌లు వేసేది. తర్వాత కుంజుమణి పనితనాన్ని చూసి బహుళ అంతస్తులకు సంబంధించిన పనులకు కూడా ఆమెనే పిలిచేవారు.

తాడు సాయంతో వేలాడుతూ పెయింటింగు వేయవలసి ఉంటుంది. సున్నం, పెయింటింగు పనులకోసం నిచ్చెనలను నిర్మించి, ఎత్తయిన ప్రదేశంలో వేలాడుతూ రంగులు వేయడమన్నది చాలా కష్టంతో కూడుకున్నపని. అయినప్పటికి క్రమంగా అలవాటు చేసుకోవడంతో కుంజుమణి ఆ పనులను కూడా సులభంగా చేసుకోగలిగింది.

ఒక స్త్రీ నిచ్చెనలపై నిల్చుని ఎత్తయిన భవంతులకు రంగులు వేయడాన్ని చాలామంది విచిత్రంగా చూసేవారు. ఆమె బృందంతో పనిచేసే కుర్రవాళ్లు కూడా ఆ విధంగా చేయలేకపోయేవారు. వారు ఎత్తయిన భవంతులకు పెయింటింగులు వేయడానికి వీలుగా ఏర్పాట్లు చేసేవారు. ఒప్పుకున్న ఏ పని అయినా కుంజుమణి చకచకా చేసుకునిపోయేది.

ఏమీలేని స్థాయి నుంచి ఆర్థికంగా నిలదొక్కుకునే స్థితికి ఆమె చేరుకుంది. ఒకప్పుడు రోజుకూలిగా ఇళ్ల నిర్మాణాలు చేసే ఆమె, ప్రస్తుతం ఆ స్థాయి నుంచి ఎంతో ఎదిగింది. ఇంతకుముందు లేని గౌరవం పొందగలుగుతోంది. కష్టపడాలన్న తత్వం ఉంటే ఏ పని అయినా చేయవచ్చునని ఆమె నిరూపించింది.

త్రిసూర్ ప్రాంతంలో ఎవరైనా పనిచేయడానికి వెనుకంజ వేసినా, స్కూలుకు వెళ్లడానికి మొరాయిస్తున్నా "చూడమ్మా కుంజుమణి ఎలా పనిచేస్తుందో!" అని ఆమెను ఉదాహరణగా చూపించేవారు. ఆదర్శమహిళగా ఆమె ఆ గుర్తింపును సంపాదించుకుంది.

* * *

త్రిసూర్ గ్రామానికి శివారులో ఉంది ఆ తోట.

చుట్టూ చెట్లతో ఉన్న తోట మధ్యలో చిన్న పెంకుటిల్లు. ఇంటి చుట్టూ చదును చేసిన స్థలంలో పూలమొక్కలు ఉన్నాయి. వెనుకగా పెరటితోటలు పెంచుతున్నారు.

ఆ ఇంటిలో కుంజుమణి ఉంటోంది.

ఆమెతోబాటు అత్తగారు, సోదరుడి పిల్లలు కలసి ఉంటున్నారు. భర్త, పిల్లలులేని ఆమె ఒంటరి జీవితానికి వారే ఆలంబనగా ఉన్నారు. పిల్లపాపలతో కళకళలాడుతున్న ఇంటిలో ఉండటం ఆమెకు ఎంతో సరదాగా ఉంటుంది.

వర్షాకాలం మొదలవడం వల్ల పెయింటింగు పనులు అంతగా ఉండటం లేదు. పనులు లేవని, రావడం లేదని కుంజుమణి అంతగా బాధపడటంలేదు. రోజుకి ఎంత కూలి లభిస్తుందో ఆమె చేసే పనులకు నెలంతా సంపాదించినది ఎక్కువగానే ఉంటోంది.

అందుకే రెండురోజులు గడపడానికి ఆ ప్రాంతానికి వచ్చింది.

ఆమెతోబాటు పిల్లలు అత్తగారు కూడా వచ్చారు.

కొడుకింటికి దూరంగా త్రిసూర్ ప్రాంతంలో ఉన్న ఆ తోట అంటే కుంజుమణికి ఎంతో ఇష్టం. అందుకే ఎప్పుడు తీరుబడి దొరికినా ఆ ప్రాంతానికి వస్తుంది. తనతో బాటు పిల్లల్ని అత్తగారిని తీసుకువస్తుంది.

అటువంటప్పుడే ఆమెకు ఆట విడుపుగా ఉంటుంది.

సాయంత్రం అయింది.

సూర్యుడు పశ్చిమానికి వాలిపోయాడు. ఎర్రని సూర్యకిరణాలు చెట్ల ఆకులోంచి పొడవుగా ప్రసరిస్తున్నాయి. దూరంగా ఆకాశంలో కొంగల గుంపు ఎగిరిపోతోంది. పక్షులు చెట్లపై వాలి గోలగోలగా అరుస్తున్నాయి. వాతావరణం ఆహ్లాదంగా ప్రశాంతంగా ఉంది.

కుంజుమణి ఒక్కతే చెట్లవెంబడి నడుస్తోంది.

ఆమె మనసుఎంతో ప్రశాంతంగా ఉంది.

ఇంతలో ఒకమ్మాయి మోపెడ్‌పై వచ్చి తోట ముందు ఆగింది. ఇంటిలో వారిని అడిగి కుంజుమణి వద్దకు వచ్చి తనని తను పరిచయం చేసుకుంది.

పెయింటరుగా ఆ ప్రాంతంలో పేరు ప్రఖ్యాతులు పొందిన విషయం తెలుసుకుని పత్రికలో వ్యాసం రాయాలని అనుకుంటున్నానని వివరాలు చెప్పమని అడిగింది.

"నేను గొప్పదానిని కాదు... నా జీవనభృతి కోసం కూలి పనిచేసేదానిని. దాని నుంచి పెయింటరుగా మారాను. పెయింటింగుల్లో రకరకాల ప్రయోగాలు చేశాను. అంతే!" అని చెప్పి, "అవునమ్మా! నీ పేరేమిటన్నావు?" కుంజుమణి అడిగింది.

"నా పేరు బిల్లాప్రగడ వెంకటరమణి. నేను ఆంధ్రా నుంచి వచ్చాను. మళయాళం తెలుసు. అందుకే కాలక్షేపంగా ఉంటుందని ఇక్కడ ప్రాంతీయ పత్రికలో చేరాను!" అంది.

తర్వాత వారిద్దరి మధ్య అనేక విషయాలు దొర్లాయి.

పెయింటింగ్ ఏ విధంగా చేస్తారు, రంగుల కలయిక ఎలా జరుగుతుంది, ఏ ఇంటికి ఎన్ని రోజులు పడుతుంది మొదలైన విషయాలన్నీ రమణి రాసుకుంది. తర్వాత కుంజుమణి పర్సనల్ విషయాలను కూడా అడిగి తెలుసుకుంది.

"మహిళలకు మీరేం చెబుతారు!"

"ఏదో చెప్పేంత గొప్పదానిని కాదు. ఆర్థికంగా స్త్రీ నిలదొక్కుకుంటే ధైర్యం వస్తుంది. ఆ ధైర్యం ఏ పనిని అయినా చేయిస్తుంది. అందుకే పనుల విషయంలో సిగ్గుపడకూడదు. చదువు లేకపోయినా పర్వాలేదు. కాని ఆర్థిక వెసులుబాటు ఉండాలి..." అంది.

"మీకు ఒంటరితనం అనిపించదా?"

"నా సోదరుడి పిల్లల్ని నా పిల్లలుగా భావిస్తాను. తీరిక దొరికినప్పుడు వారితో ఆటలాడుకుంటాను. ఒంటరితనం అనిపించినప్పుడు వారిని దగ్గరికి పిల్చుకుని కథలు చెబుతాను. ఈ ప్రపంచంలో నాది అనేది ఏది లేదు." ఆమె కళ్లల్లో తడి...

రమణి ఏం మాట్లాడలేదు.

ఆమె చెప్పిన విషయాలు రాసుకుంది.

తర్వాత తోటలోంచి నడుచుకుని పెంకుటిల్లు వద్దకి వచ్చారు. కుంజుమణి కాఫీ చేసి తీసుకువచ్చి రమణికి అందించింది.

సిప్ చేసి "చాలా బాగుంది. మీ మనసు లాగానే" అంది నవ్వుతూ.

ఆమె నవ్వుతో కుంజుమణి శృతి కలిపింది.

పావలాకే...! రూపాయికైతే...!

త్రినేత్రి

రూపాయికి నాలుగు... రూపాయికి నాలుగు...చౌక చౌక అని ఎవరన్నా అరుస్తున్నారనుకోండి. విన్నవాళ్ళెవరైనా ఏవిటంత చౌకని అమ్మేవాడి దగ్గరికెళతాం.

ఏ గంగరేక్కాయలో అమ్మేవాడు అలా పిలిచి మనల్ని ఆకట్టుకుంటాడు. తన కాయలు మనకు అమ్ముతాడు. మనకూ కాయలు, ధర నచ్చితే కొనుక్కుంటాం.

రేక్కాయలే కదా అని ఇంకా బేరమాడుతాం. ఓ అబ్బాయ్... రూపాయికి ఆరుకాయలిస్తావా పదిరూపాయలవి కొంటా అనంటాం.

అంతే కాదండోయ్...

మనతో పాటు ఎక్స్ట్రాక్టయి కొనడానికి ఒకరో ఇద్దరో కూడా ఆ బండి దగ్గరకొస్తారు కదా! వాళ్ళను కూడా మనం కలుపుకుంటూ చెప్పు రూపాయికి ఆరిస్తే వీళ్ళుకూడా కొనుక్కుంటారని బేరం చూపెట్టేస్తాం.

రూపాయికి నాలుగు...ఒకటైతే పావలా అని ఏ ములక్కాడల గురించో అనుకోండి...ఏవిటబ్బా ఇంత చవగ్గా ఇచ్చేస్తున్నాడు అని అనుమానిస్తాం.

అనుమానపు చూపులకి ఆ ములక్కాడలు ఎండి పోయినట్టు కనబడిపోతాయి. మనకంటగట్టేయాలని చూస్తున్నాడని మనలోమనం అనేసుకుంటాం.

రూపాయికి నాలుగు అని ఏ యాపిల్ పండ్లు గురించో అంటే ఇక మనం ఆ పళ్ళను పాడై పోయినవి మనకమ్మాలని చూస్తున్నాడని అల్లంత దూరంనుంచి చూసేసి నిర్ధారించేసుకుంటాం.

ఇటీవల ఓ సరికొత్త సరుకులా మార్కెట్టులో పోటీపడుతున్న ఎలక్ట్రానిక్ "మీడియాకూడా ఈ "భలే మంచి చౌక బేరం థీయరీ" అబ్బిందండి.

కొత్త బేరగాళ్ళు అంటే చాలామంది ఉన్నారనుకోండి. నేను చెప్పుతున్న ఆ కొత్త బేరగాళ్ళు ఫోన్లు, ఫోన్లలోని కాల్సు, ఆ కాల్‌రేట్లు బేరగాళ్ళ గురించన్నమాట.

ఈ ఫోన్ల బేహార్లలో మన సొంత ఊరోళ్ళున్నారు. బయటూరి వాళ్ళున్నారు. బయట దేశంనుంచి వచ్చి ఫోన్ల రయాలు అమ్ముకునేవాళ్ళూ ఉన్నారులేండి!

ఈ ఫోన్ల వ్యాపారులు తమ ఆకాశమంతెత్తు హోర్డింగుల్లో భూ నభోంతరాలు దద్దరిల్లేలా చౌక చౌక అనంటున్నారు.

ఒకడేమో చిన్నచిన్న పిల్లల ముద్దుముద్దు మాటల మూటలు మనముందు పెట్టి మా ఫోనుపెట్టి తీసుకుంటే కాల్ రేటు తక్కువ, కాల్ పల్సు ఎక్కువ అనంటాడు.

ఇంకోడేమో... ఓ ముద్దులఅమ్మణిని, ఓ లావుపాటి సుమో కుస్తీ వీరుడి ఒళ్ళోనే కూర్చోబెట్టి మా ఫోను కొంటే ఇలా మీకూ కుదరొచ్చు అని ఊరిస్తున్నారు.

నిన్నగాక మొన్న ఓ కొత్త హోర్డింగు వెలిసిందిలేండి. దాన్ని మన ఆడాళ్ళూ చూసుంటారు.

పావలాకే ఒక ఎస్ ఎమ్ ఎస్...రూపాయికైతే నాలుగు ఎస్సెమ్మెస్‌లు...చౌక చౌక అని ఆ ఫోన్ వ్యాపారి తన ఐడియాని ఆ హోర్డింగ్‌పై పరిచాడు.

బేరం కుదిరితే ఎవరైనా కొనుక్కుంటారా చెవిలో జోరీగల్ని...అదేలేండి సెల్‌ఫోన్లని.

రూపాయికి నాలుగు... రూపాయికి నాలుగు అని అనడంతో పాటుగా ఓ బొమ్మకూడా వేశారులేండి. దానిగురించే మనం ముచ్చటించుకోవాలి.

రూపాయికి నాలుగు ఎసెమ్మెస్సులు అంటూ...ఓ నలుగురు మిస్సులు ఓ మిస్టరుమీద పడుతున్నట్లు పంచవర్ణాల చిత్రం. దానికి తోడుగా "వట్ ఛేంజ్ యువర్ ఐడియా" అనే హితోక్తి అదనం.

అదండీ బేరం.

రూపాయికి నాలుగు ఎసెమ్మెస్సులు...ఎంత చౌక ఎంత చౌక! నలుగురు మిస్సులంత చౌక!!

ఎక్స్ఛేంజ్ అయ్యే ఐడియా ఇదేగా!!!

ఏ రేక్కాయలో, కూరగాయలో అయితే ఇలా బేరం జరగటం, మనం నష్టపోతే వాడు లాభపడ్డం, వాడు నష్టపోతే మనం లాభపడ్డం...అంతే అక్కడకా విషయం చెల్లు.

కానీ ఇలా రేక్కాయలు, కూరగాయలకంటే చవగ్గా, నిర్జీవ వస్తువుల కంటే నీచంగా ఆడవాళ్ళను చూడ్డం వుందే... అదెంత హీనమైందో....?!

ఇలా చూస్తూ ఊరుకుండి పోవడం లాభంలేదర్రా...

చల్...మనమూ హోర్డింగులు కడదాం పదండి.

"ఆడవాళ్ళ శరీరాలను అడ్డంపెట్టుకుని వ్యాపారం చేయాలనుకున్న హోర్డింగ్‌లపై కొట్టే ఒక పేడ తట్టకి పది తట్టల పేడ ఉచితం. దీన్ని రూపొందించిన వాడి ఇంటి ఆడకూతురే ఇలా చేస్తే ఒక తట్ట పేడకు పదివేల చప్పట్లు."

✤

"హోమం... బస్సు హోమం"

రుక్మిణి

"ఏ... బి...సి...డి...పి... క్యూ... ఆరె అద్దద్దద్ద... అదే... దాన్ని దెబ్బ తియ్యండ్రా అంటే విన్నావుకాదు బామ్మర్దీ... ఏమాయె?" బాబుగారు పంచె, గోచీ సదురుకుంటూ చిందులు తొక్కుతూ ఒక్కటే హడావుడి పడిపోతండు.

"ఘోరం... ఘోరం జరిగిపోయింది బావా... మన ఎమ్మెల్లేగారిని కాల్చి పారేసింద్రు..." సోమయ్య సెల్ ఫోను పడేసి లొల్లిలొల్లిగా అన్నాడు. బాబుగారు గెంతులెక్కువ చేశాడు. కాళ్ళాడించడానికి కదల్టంలేదు. ఒక్కసారే అయిదారు సెల్‌ఫోన్లందుకుని టప..టప.. జిల్లాలకు ఫోన్లు మోగించిపారేస్తండు.

"మన ప్రస్తుత టార్గెటు... అదే... పి..క్యూ...ఆర్... ఆర్టీసీ... ఏంటి... అద్దాలు పగలగొడుతున్నారా... నో...నో... స్మాష్... మొత్తానికి మొత్తం తగలేయండి... టైర్లతో సహా... మీకేం భయంలేదు... 'మరి మన అప్పోజిషన్‌వాళ్ళు అధికారంలో వున్నం గదాని మన వాళ్ళందరినీ వరసబెట్టి అట్లా నరికేసుడుకు తగులుకుంటే ఎవరూ మిగుల్రు! మన పార్టీ తుడిచి పెట్టుకపోద్ది!"

బాబుగారు చెవట్లు తుడుచుకుని ఆర్డర్లేస్తుండు. సోమయ్య నోరు బార్లా తెరిచి అదిరిపడుతూ వింటండు.

"సమ్మెలు చేయించండి... బంద్‌లు... ధర్నాలు... రాస్తారోకోలు..."

"బావా...బావా!" సోమయ్య ఇకిలించాడు. బాబుగారు కనుబొమలెగరేసిండు.

"అదికాదు బావా... ఈ బంద్‌లూ... హర్తాళ్ళూ ప్రజల జీవితాల్ని స్తంభింపజేస్తయనీ... అట్లా ఏ పార్టీ చేసినా అది ఘోరాతిఘోరమైన నేరమనీ నీవే అంటివిగా!"

"ట్ట ట్ట...ట్ట... మనం స్వర్ణాంధ్ర సాధనలో వున్నపుడు దానికి ఇవి అడ్డుపడ్తాయని అట్లా వాగాం! మరిపుడు అధికారంలో వున్నవారికి అస్సలు 'ప్రజాసంక్షేమం' పట్టనే పట్టదని తేలిపోయిందిగదా..."

"అట్లా అని ఎవరు తేల్చిపారేసారు బావా?" సోమయ్య దిగాలుగా అడిగిండు.

"మనమే! మనమే తేల్చేశాం... మనకధికారం లేదు గాబట్టి! అధికారంలోకి మనల్ని కాదని వచ్చినవాడు ఎట్లాగూ మన రాష్ట్రానికి 'మేలుచేయిడూ' అనేగదా మనం తేల్చిపారేస్తాం! మనలాగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించే మొనగాడు ఎవడూ లేడుగాక లేడు...అంతే!"

"అపుడేమో ప్రపంచబ్యాంకు వాడి పెత్తనానికి కూలబడి ఇట్లాంటి రకరకాల ఆర్డర్లేసేవాడు. మనం అట్లా వాటిని అమలుకు పూనుకోడంతో జనాలు తగులుకుని ఏ ఆందోళన చేసినా మనం మన లాఠీల... తుపాకుల దెబ్బ చూపించేటోళ్ళం కద బావా!"

"బామ్మర్దీ! (బాబు గాండ్రించాడు)" బ్యాంకుగారి గురించి మాట్లాడకు మండిపోతుంది. విశ్వాసం లేనోళ్ళు. ఎన్ని మర్యాదలు... వాళ్ళు వచ్చినపుడల్లా మన సైబరీబాదులో ఎన్ని ఏర్పాట్లు... హంగులు... పూలకుండీలు... బిచ్చగాళ్ళు మాయం... హబ్బే... వాళ్ళాడించినట్లు... కోతిపిల్లోలిగ ఆడితిని... గెంతితిని! హబ్బే!" (బాబుగారు తలబాదుకున్నాడు)

"బావా... ఏమైంది బావా" (సోమయ్య మిక్కిలి ఆందోళనగా)

"అదేర బామ్మర్దీ... అదే బ్యాంకు... గిపుడు నా అపోజిషన్ ... గెలిచిన సి.యం.కు వుదారంగా అప్పులివ్వడానికి... వేలకోట్లతో ముందుకొస్తున్నార్రా బామ్మర్దీ... అట్లా జరగడానికి అస్సలు వీల్లేదు...అంతే!"

సోమయ్య తెల్లబోయాడు. "అరె...ఇందులో వింతేముంది బావా! వాడిష్టం... ఎవడి బుజాలమీదనైన ఎక్కుతాడు. అప్పులిస్తాడు. ఆర్డర్లేస్తాడు. మనకేంటీ?"

బాబు గుర్రుగా చూశాడు. "మూర్ఖుడా... 'అప్పుల గొప్పల క్రెడిటు' దక్కాల్సింది మనకు-వాడివ్వడానికి వీల్లేదు. నేను అలనాడు అధికారంలో వున్ననాడు ప్రభుత్వ రంగాన్నే లేకుండా చేస్తానని మాటిచ్చి చాలావరకు చేసిపారేశా! అధికారం వూడింది. అయినా వూరుకుంటానా? వుడతాభక్తి... చూపిస్తా..."



సెల్‌ఫోన్లు కిరకిరమని మొగాయి. బాబుగారు లపలప అందుకున్నాడు. 'ఆహాఁ... ఎన్ని" పందొమ్మిదా? సర్సరె... మీరు... యాభయ్యారా... నలభయ్యా... ముప్పయ్యా... ఇంకా... ఇంకా... ఎన్ని వీలైతే అన్నింటిని తగల నూకండి... హహ్హహ్హా... ఒరె బామ్మర్దీ... ఇప్పటికి ఆరొందల బస్సులు మటాష్! ముప్పయి కోట్లు పటాస్... హహ్హహ్హా..."

సోమయ్య బావవంక ఛీదరగా చూశాడు... అయ్యొ బావా... నక్సలైట్లూ... స్టూడెంట్సూ ఒకటిరెండు బస్సులు తగలేస్తే బారెడు లెక్చరు దంచేటోడివి. టీవీల్లో వూదరేసేవాడివి – మరిపుడు అన్ని బస్సులు తగలేస్తుంటే తందానాలేస్తున్నవేం బావా!"

"రాజకీయం... మూర్ఖుడా... విను అప్పుడు నేనే ఆర్టీసీని గుటుక్కుమనిపించి, ప్రైవేటోళ్ళకు అమ్మిపారేద్దామంటే నానా అల్లరిచేసి, సమ్మెలు చేసిరి! బెదిరిచ్చిరి! అప్పట్నుంచి గదంటెనే నాకు వళ్ళు మంట! దీని 'ఖతం' నా కళ్ళముందే కదలడుతుంది. ఆనాడు బ్యాంకు ప్రెసిడెంటుతో రహస్యంగా దీన్ని అమ్మిపారేస్తానని ప్రతిజ్ఞలు చేసి ఫేలయితిని. అందుకే నాకు కోపం.. కసి...

సోమయ్య హడలిపోయాడు. "అంటే మొత్తం బస్సుల్నే వదలనంటావా?"

"వదిలేదిలేదు... ఒరే... దీనివల్ల ఒకే దెబ్బకు రెండు పిట్టలు!"

"పిట్టలా... ఎవరికి... నాకే!" సోమయ్య గందగోళంగా అడిగాడు.

"కాదు... వినరా బస్సుల్యేక కొంతకాలం రూట్లు మూతపడతాయి. అపుడు ప్రైవేటు బస్సులోళ్ళు రెచ్చిపోయి తమవి నడిపిస్తారు. జనం వాటికలవాటు పడతారు. తర్వాత ఆర్టీసీని మర్చిపోతారు."

"మరి రెండో పిట్టో!" ఆమాయకంగా అడిగాడు.

"హహ్హా... ఈ గందరగోళం చూసి బ్యాంకోడికి గాబరా పుడుతుంది. ఈ సమ్మెలు... ధర్నాలు.. అశాంతి... మంటల పొగలు చూసినాక వీడు ఒక్క డాలరైనా విసరడు"

"వామ్మో!" సోమయ్య నింపాదిగానే గునిగాడు.

"ఈ గవర్మెంటు పని చేయలేదు. ప్రాజెక్టులు కట్టలేదు. అని మంత్రుల్ని ప్రజలు నిలదీస్తరు. అపుడు 'అప్పులు గొప్పగా తెచ్చిన మన 'గొప్ప' ను గుర్తు తెచ్చుకుంటరు. మన వైపు మొగ్గుతారు... లలా...లలలా...లలా...ల.."

* * *

"అన్నీ... అట్లా మన బాబుగారి అపోజిషన్ పార్టీ జీరో అయినా... ఈ దెబ్బకు చిగురించాలనుకుంటుందా?'' జక్కులోడు అమాయకంగా అడిగాడు. యాద్గిరి బీడీ చివరి పీకుపీకి దూరంగా విసిరేశాడు.

"అదేమోగానీ మళ్ళీ బాబుగారు బోర్లాబొక్కల పడిపోతండు. బస్సులు పగలకొట్టి తగలేసిన ఛోటా మోటా ముఠా నాయకుల్ని పోలీసులు అరెస్టులు చేసి బొక్కలోకి తోస్తున్నరు. రెవెన్యూ రికవరీలు పెట్టి... గోళ్ళుడగొట్టి ఈ నష్టాన్నంతా వసూలు చేసే ప్రయత్నంలో వున్నారు. లేకపోతే 'పచ్చపార్టే' కట్టాలని అడుగుతున్నారు.

"అడిగితే"?! జక్కులోడు అమాయకంగా అడిగాడు.

"చెవుడు తలకాయ... చేతి చవురు బాగోతం ఎవడిక్కావాలె – గిట్ల తగలబెట్టిన బస్సులకు పెనాల్టీలు కట్టి ఇంకా ఆ పార్టీలోనే ఎవడుంటాడు. రాబడి తప్ప 'పోవడం' ఇంతకాలం లేదాయె.

జక్కులోడుకి అర్థమై పగలబడి నవ్వడానికి సిద్ధపడిపోయాడు. ✤

ఆరోగ్యం

'హెపటైటిస్ - బి'

ఎందుకు ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది?

ప్రపంచవ్యాప్తంగా సీరమ్ హెపటైటిస్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది. ఏ యేటి కాయేడు వ్యాధికి గురవుతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. ఈ సీరమ్ హెపటైటిస్‌నే 'హెపటైటిస్-బి' అంటారు. హెపటైటిస్-బి వైరస్ (హెచ్.బి.వి) వల్ల వస్తుంది. మానవులకు మాత్రమే పరిమితమైన ఈ వైరస్, వైరస్ కలిగి వున్న వారి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతున్నది. వైరస్ ముఖ్యంగా దేహంలోని లివర్ (కాలేయం)ను ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది.

డా॥ ఆర్.వి. రాము

లివర్ 'హెపటోసైట్స్' అనే కణాలతో నిర్మితమవుతుంది. ఆ కణాలనే, వైరస్ ఇన్‌ఫెక్షన్‌కు గురిచేస్తుంది కనుకనే దీనిని హెపటైటిస్ వ్యాధి అని పేర్కొన్నారు. (లివర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'హెపటాలజీ' అంటారు). వైరస్‌ల వలననే కాకుండా, బ్యాక్టీరియా, అమీబావంటి పరాన్న జీవుల వల్ల కూడా హెపటైటిస్ రావచ్చును. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైరల్ హెపటైటిస్‌కు ఏడు రకాల వైరస్‌లు కారణమవుతున్నాయని వైద్య శాస్త్ర పరిశోధనల్లో వెల్లడైంది. "ఎ" 'నుండి "జి" (ఎ టు జి) వరకు నామకరణం చేయబడిన ఏడు రకాల వైరస్‌లలో "బి", "సి" వైరస్‌లు మాత్రమే ప్రమాదకరమైనవిగా గుర్తించారు. ఇందులోనూ "బి" వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది. ఇతర వైరస్‌ల వల్ల సంభవించే హెపటైటిస్ 'సెల్ఫ్ లిమిటింగ్' వ్యాధిగానే పరిగణిస్తారు. ప్రస్తుతం హెపటైటిస్ -బి వ్యాధి పెద్ద చర్చనీయాంశమైంది. అయితే వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్నదని, వైరస్ కారణంగా మృతి చెందుతున్న వారి సంఖ్య కూడా దేశంలో గణనీయంగా పెరిగిపోతున్నదన్నది వాస్తవం. 1994లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం 98,800 మంది 'హెపటైటిస్ -బి' బారినపడ్డారు. ఆ సంఖ్య 1996 నాటికి 93,258కి తగ్గిందని ప్రభుత్వం చూపుతున్నా.. వాస్తవంగా రోగుల సంఖ్య పెరిగిందే తప్ప తగ్గలేదన్నది ఎవరూ కాదనలేని నిజం. ప్రభుత్వ లెక్కలకు అందకుండా ఎంతోమంది వ్యాధి బారిన పడుతున్నారు. మృతి చెందుతున్నారు. ఏటా ఎంతోమందిని బలితీసుకుంటున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లే వుంది. కనీసం వ్యాధి వ్యాప్తి నిరోధానికి ప్రజాచైతన్య కార్యక్రమాలను కూడా చేపట్టలేదు. మందుల కంపెనీలు వ్యాక్సిన్‌ను రూపొందించాక వ్యాధిపై చైతన్యం వచ్చింది. మందుల కంపెనీల లక్ష్యం లాభాపేక్షే అయినప్పటికీ, ప్రాణాంతక మహమ్మారికి కళ్ళెం వేసే అవకాశాలు రావడం ముదావహమైన విషయం. నేడు వ్యాక్సిన్ తీసుకున్నా, తీసుకోకపోయినా వ్యాధి వ్యాప్తి విషయంలో చాలా మంది వ్యక్తిగత జాగ్రత్తలకు ప్రాధాన్యం ఇస్తున్నారంటే ఆ ఘనత ఫార్మాస్యూటికల్ కంపెనీలదేగాని, ప్రభుత్వానిది కాదు.



ప్రస్తుతం ప్రపంచ ప్రజలను 'హెపటైటిస్-బి' వణికిస్తున్నది. ఈ వైరస్ ఎయిడ్స్‌కారక హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్సీ వైరస్ (హెచ్.ఐ.వి.) కన్నా వందరెట్లు వ్యాధిని కలుగజేయడంలో శక్తివంతమైనది. హెచ్.ఐ.వి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందాలంటే కనీసం 0.1 మిల్లీలీటర్ల రక్తం అవసరమవుతుంది. అదే హెపటైటిస్-బి వైరస్ (హెచ్.బి.వి) వ్యాప్తికి 0.00004 మిల్లీలీటర్ల రక్తం సరిపోతుందని పరిశోధనల్లో తేలింది. హెచ్.బి.వి కూడా హెచ్.ఐ.వి. లాగానే విశృంఖల లైంగిక సంపర్కం, సరిగా స్టెరిలైజ్ చేయని ఇంజక్షన్ సూదులు, సిరెంజ్‌లు, శస్త్ర చికిత్సా పరికరాలు, రక్తమార్పిడులు (బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్స్) చెవులు, ముక్కు పట్టించుకు సూదులు, పచ్చబొట్లు పొడిపించుకునే సూదుల ద్వార క్షౌరశాలల్లో ఉపయోగించే రేజర్ల ద్వారా వైరస్ ఒక నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వైరస్ కలిగి స్త్రీ గర్భం ధరిస్తే, గర్భస్థశిశువుకు కూడా వైర సోకుతుంది. దీనినే శాస్త్రీయ పరిభాషలో "వర్టిక ట్రాన్స్‌మిషన్" అంటారు. వైరస్ కలిగిన వ్యక్తు ముఖ్యంగా పిల్లలు ఆడుకునేటప్పుడు గాయాలై రక్త కారుతుంటే, ఆ రక్తం మరొకరి గాయాలకు ప్రత్యక్షంగ తగిలితే వైరస్ వ్యాప్తి చెందుతుంది. దీనినే "హారిజాంట ట్రాన్స్‌మిషన్" అంటారు. హెపటైటిస్-బి వైరస్ శరీర వెలుపల సాధారణ ఉష్ణోగ్రత వద్ద వారం రోజులపాట సజీవంగా ఉండగలదు. వైరస్ శరీరంలో ప్రవేశించి వెంటనే లక్షణాలను బహిర్గత పరచదు. కొందరిల మాత్రమే రెండు నుంచి ఆరు నెలల కాలంలో సాధార కామెర్ల (జాండిస్) రూపంలో బయటపడుతుంది మరికొందరిలో వైరస్ శరీరంలో వున్నప్పటికీ ఎలాం అనారోగ్య లక్షణాలు బయటపడవు. కాని వీరి నుం వైరస్ మరొకరికి వ్యాప్తి చెందితే, వారిలో వ్యా లక్షణాలు బహిర్గత పడవచ్చును. ఇలా వైరస్‌ను దేహంల కలిగిఉన్నా ఎలాంటి అనారోగ్య లక్షణాల బయటపడవు. కాని వీరి నుండి వైరస్ మరొకరి వ్యాప్తి చెందితే, వారిలో వ్యాధి లక్షణాల బహిర్గతపడవచ్చును. ఇలా వైరస్‌ను దేహంలో కలిగి ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా, ఇతరులకి వైరస్‌ను వ్యాప్తిజేసే వారిని "వాహకులు" (కారియర్స్ అంటారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హెచ్.బి.వి కారియర్స్ సంఖ్య 35కోట్ల మంది ఉండగా అందుల 4.5 కోట్ల మంది భారతీయులేనని ప్రపంచ ఆరోగ సంస్థ నివేదికలు తెలుపుతున్నాయి. తగు ముంద జాగ్రత్తలు పాటించకపోతే 2005 సంవత్సరం నాటి 42.5 కోట్లకు దాటుతుందని ఆ సంస్థే హెచ్చరిస్తోంది కారియర్స్ విషయం అలా వుంచితే ప్రపంచ వ్యాప్తంగ నేడు 2000 కోట్ల మంది 'హెపటైటిస్-బి' వైర కారణంగా సంభవిస్తున్న సిర్రోసిస్ ఆఫ్ లివర్, లివ క్యాన్సర్‌లతో బాధపడుతున్నారు. ఏటా 30 నుంచి 4

లక్షల మంది మృత్యువాత పడుతున్నారు.

'హెపటైటిస్-బి' వైరస్ శరీరంలో ప్రవేశించాక అది కాలేయ కణాలలో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో స్పష్టంగా చెప్పడం సాధ్యంకాదు. ఇంతకు ముందే పేర్కొన్నట్లుగా కొందరిలో ఎలాంటి లక్షణాలను బహిర్గతపరచక పోవచ్చును. కొందరిలో కాలేయ కణాలను వ్యాధికి గురిచేసి జాండిస్ (కామెర్లు) వంటి లక్షణాల రూపంలో బయటపడవచ్చును. కొంత కాలానికి "హెపటోసెల్యులార్ కార్సినోమా" అనబడే కాలేయ క్యాన్సర్‌కు దారితీయవచ్చును. ఒకసారి వ్యాధి లక్షణాలు బయటపడ్డాక రోగులకు ప్రత్యేకంగా చేయగలిగిన చికిత్స ఏమీ లేదనే చెప్పాలి. అల్లోపతి వైద్య విధానంలోనే కాదు ఏ వైద్య విధానంలో కూడా వైరల్ హెపటైటిస్‌కు తాత్కాలిక ఉపశమన, సపోర్టివ్ చికిత్సలే తప్ప ప్రత్యేక చికిత్స లేదన్న విషయం గుర్తించాలి. అయితే వేలాది రూపాయలు వెచ్చించి ఇంటర్ ఫెరాన్‌లు ఇంజెక్షన్ రూపంలో ఇస్తే వ్యాధి తగ్గుతుందనే వాదన ఒకటి ఉంది. చాలా మంది వైద్య నిపుణులు ఈ వాదనను సమర్థించడంలేదు. కొందరు వ్యాధికి గురైనవారు ఏ మందూ తీసుకోకపోయినా కోలుకోవడం సహజంగానే జరుగుతున్నది. అది ఆయా వ్యక్తుల వ్యాధి నిరోధక వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుందే తప్ప మందుల వల్లనే అని చెప్పలేము. శరీరంలో ప్రవేశించాక మనం చేయగలిగింది చాలా తక్కువ అని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. అయితే వైరస్ శరీరంలో ప్రవేశించినా వ్యాధి లక్షణాలను బహిర్గత పరచకుండా నిరోధించే వ్యాక్సిన్‌లు ఇప్పుడు లభ్యమవుతున్నాయి. 1987లో 'హెపటైటిస్-బి' వైరస్ సర్ఫేస్ యాంటిజన్ ఆధారంగా రూపొందించిన వ్యాక్సిన్ అమెరికాలో అందుబాటులోకి వచ్చింది.

ఇప్పటికీ ఈ వ్యాక్సిన్ ఖరీదైనదనే చెప్పాలి. ఒక్కో మోతాదు ధర 200-300 రూపాయలకు పైగానే ఉంది. ఇటీవలనే 'హెపటైటిస్-బి' వైరస్ కలిగి వున్న వ్యక్తుల 'ప్లాస్మా' నుండి రూపొందించిన వ్యాక్సిన్ మార్కెట్‌లోకి వచ్చింది. ఈ వ్యాక్సిన్ చాలా తక్కువ ధరకే లభ్యమవుతున్నది. ప్రస్తుతం మనదేశంలోనే రెండు రకాల వ్యాక్సిన్‌లు దొరుకుతున్నాయి. అందువల్లనే వ్యాక్సిన్ సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి. హెపటైటిస్-బి వ్యాక్సినేషన్‌ను నేషనల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో చేర్చి దేశంలోని పిల్లలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వాలనే ప్రతిపాదనను పార్లమెంట్‌లో చర్చించడం జరిగింది. దేశంలోని రెండున్నర కోట్ల శిశువులకు వ్యాక్సిన్ ఇచ్చేందుకు 7,000 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, ప్రస్తుతం అంత ఖర్చును భరించడం సాధ్యంకాదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే 1996 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ఢిల్లీలో పుట్టిన శిశువులందరికీ వ్యాక్సిన్ ఇస్తున్నారు. జనవరి 2002 నుంచి మన రాష్ట్రంలోని ఆరు జిల్లాలలో శిశువులకు హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉచితంగా ప్రభుత్వమిస్తున్నది. హెపటైటిస్-బి వ్యాక్సిన్‌ను మూడు మోతాదులలో తీసుకోవలసి వుంటుంది. వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యాక్సిన్‌ను మొదటి మోతాదు తీసుకున్న నెలకు రెండో మోతాదు తీసుకోవాలి. తర్వాత ఆరు నెలలకు మూడో మోతాదు తీసుకోవలసివుంటుంది. 10 సంవత్సరాల లోపు పిల్లలకు 0.5 ఎం.ఎల్, పది సంవత్సరాల పైబడిన వారికి 1 ఎం.ఎల్. వ్యాక్సిన్ ఇవ్వాలి. వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ఫలితాలుండవు. హెపటైటిస్-బి వైరస్ కలిగిన తల్లికి పుట్టిన శిశువులకు వెంటనే వ్యాక్సిన్ ఇవ్వాలి. అప్పటికే వైరస్ కలిగి వున్న వ్యక్తులకు వ్యాక్సిన్ వల్ల ప్రయోజనం ఉండదు, అలానే నష్టమూ ఉండదు.



ఏది ఏమైనా 'హెపటైటిస్-బి' వ్యాధికి సరైన చికిత్సలేదు. అంటే మందులు లేవు. కనుక వైరస్ వ్యాప్తిచెందే విధానాలలో ముందు జాగ్రత్తలు, వ్యాక్సిన్ మాత్రమే నిరోధానికి శరణ్యమని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. ముఖ్యంగా రక్తమార్పిడి అవసరమైనప్పుడు, హెపటైటిస్-బి వైరస్ పరీక్ష చేశాకే రక్తం స్వీకరించాలి. భార్యేతర లేదా భర్తేతర లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలి. భార్యాభర్తలలో ఎవరికైనా వైరస్ సోకితే మరొకరు వ్యాక్సిన్ తీసుకోకుండా లైంగిక సంపర్కంలో పాల్గొనరాదు. ఇంజెక్షన్ సూదుల విషయంలో జాగ్రత్త వహించాలి. అత్యవసర పరిస్థితులలోనే ఇంజెక్షన్‌కు అంగీకరించాలి. ముఖ్యంగా వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, లాబోరేటరీ టెక్నీషియన్‌లు మొదలైన హై రిస్క్ గ్రూప్ వారు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలి. వైరస్ సోకిందేమోనన్న అనుమానం గల వ్యక్తులు హెచ్.బి.ఎస్.జి. అనే పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చును.

ప్రభుత్వం ఉచితంగా అందరికీ వ్యాక్సిన్ ఇవ్వలేకపోయినా, కనీసం సబ్సిడీల ద్వారా రేటు తగ్గించి సామాన్యులకు వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు 'హెపటైటిస్-బి' వ్యాధి నిరోధానికి ప్రజాచైతన్యంతో ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించగలిగిన నాడు హెపటైటిస్-బి, ఎయిడ్స్ వంటివే కాదు ఎలాంటి వ్యాధులనైనా నిర్మూలించడం సాధ్యమవుతుంది.



హెపటైటిస్-బి వ్యాక్సిన్ వినియోగం విషయంలో...

డి.పి.టి. పోలియో వ్యాక్సిన్‌లు పిల్లలకు చిన్న వయస్సులోనే ఇవ్వడం జరుగుతుంది. పెద్దలకు ఆ వ్యాక్సిన్‌ల అవసరం వుండదు. అంతేగాక డి.పి.టి. పోలియో వ్యాక్సిన్ అంత ఖరీదైనవి కావు. అదే హెపటైటిస్-బి వ్యాక్సిన్ అయితే ఏ వయస్సు వారికైననూ యివ్వవచ్చును. వ్యాక్సిన్ ఖరీదైనది కూడా. ప్రస్తుతం ప్రభుత్వం యిస్తున్న వ్యాక్సిన్ 10 సంవత్సరాల వయస్సు గల వారి వరకు సమర్థవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా హై రిస్క్ గ్రూపుకు చెందిన వారు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాల్సిన అవసరం వుంది. అయితే ప్రభుత్వం నిర్దేశిత వయస్సులోని శిశువులకు మాత్రమే ఉచితంగా హెపటైటిస్-బి వ్యాక్సిన్‌ను యిస్తుంది. అందుకు సంబంధించిన శిశువుల గణాంక సర్వేలను కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో గ్రామ గ్రామాన నిర్వహించి వ్యాక్సిన్ మోతాదులను పంపిణీ చేస్తుంది. ఈ నేపథ్యంలో హెపటైటిస్-బి వ్యాక్సిన్ నిర్దేశించిన శిశువులకు కాకుండా దుర్వినియోగమయ్యే అవకాశాలు మెండుగా వున్నాయి. వ్యాక్సిన్ దుర్వినియోగాన్ని నిరోధించడంలో ఆరోగ్య కార్యకర్త (ఎ.ఎన్.యం/నర్సు)ల పాత్ర కీలకమైనది. వారు ఎంతో నిజాయితీగా, నిస్వార్థంగా, నిర్మోహమాటంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. కొంతమంది బంధుమిత్రులు, వైద్యాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, పలుకుబడిగల స్థానికులు ఆరోగ్య కార్యకర్తలపై ఒత్తిడి తెచ్చి వ్యాక్సిన్ దుర్వినియోగానికి పాల్పడే ప్రమాదం వుంది. వ్యాక్సిన్ వినియోగంపై వైద్య అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణను ఏర్పాటుచేయాలి. దుర్వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సిన్‌ను సురక్షిత ఉష్ణోగ్రత వద్ద (2 డిగ్రీల సెంటీగ్రేడ్ నుండి 8 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు) నిల్వ వుంచడంలో జాగ్రత్త వహించాలి. తగిన భద్రతతో ఆటో డిజేబుల్ సిరంజ్‌లు, సూదుల స్టెరిలైజేషన్‌ను కాపాడుతూ వ్యాక్సిన్‌ను యివ్వాలి. వ్యాక్సిన్ మోతాదు 0.5 ఎం.ఎల్.కు తగ్గకుండా కచ్చితంగా యివ్వాలి. విద్యావంతులు అయిన పౌరులు బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి. నిర్దేశిత వయస్సులోనే శిశువులకు ఈ వ్యాక్సిన్ అందేలా చూడాలి. అప్పుడే హెపటైటిస్-బి ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం ఫలప్రదమవుతుంది.

(హెల్త్‌హెల్ప్ సౌజన్యంతో)

పుస్తక పరిచయం

అమ్మ జన్మకావ్యం తొలెరుక

అమ్మను అధ్యయనం చేయడం అంటే 'స్త్రీ జీవితాన్ని నవంగ్రంగా దర్శించడమే. పితృస్వామ్యం సృష్టించి పెంచిపోషిస్తున్న ప్రపంచవ్యాప్త వ్యవస్థల విధానాల్లో 'స్త్రీ'ని పురుషుల కోరికలు తీర్చే యంత్రంగా, మార్కెట్ సరుకుగానే భావించడం జరిగింది. కాని అపురూపమూ, అత్యంత శక్తివంతమూ అయిన ఆమె జన్మలోని ఔన్నత్యాన్ని, త్యాగాన్ని, వేదనను మాత్రం గుర్తించరు. అమ్మ అఖండప్రేమకు కేంద్ర బిందువు. సమస్త పారంపరిక వికాసాలకు మూలం అమ్మ. మారుతున్న సామాజిక స్థితిగతుల మధ్య లుప్తమైపోతున్న మానవీయ విలువల మధ్య 'అమ్మ'లు అనుభవిస్తున్న ప్రత్యక్ష అప్రత్యక్ష హింసను చూసి చలించి ఛాయరాజ్ 'తొలెరుక' దీర్ఘ కవితా కావ్యాన్ని వెలువరించాడు. ఆదిమ యుగం నుంచి ఆధునిక యుగం దాకా కాలాల లక్షణాల్ని విశ్లేషిస్తూ ప్రాకృతిక పరిణామాల్ని అన్వయిస్తూ 'అమ్మ'తనం వెనక నిక్షిప్తమైన ధర్మావిష్కరణలను సాంద్రతరమైన కవితాధారతో వివరిస్తాడు. ఈ కావ్యాన్ని 'జన్మకావ్యం' అనడంలో కూడా ఔచిత్యం ఎంతో ఉంది. ఆరు ఖండాల ప్రపంచానికి జన్మనిచ్చి తను సృష్టించిన లోకంలో తానే అరంగుళమంత గౌరవాన్ని పొందలేక పోతున్న స్థితికి ఈ కావ్యం అద్దం పట్టింది. దిగజారుతున్న సాంస్కృతిక ప్రమాణాలో అమ్మ ఒక సౌందర్యానుభవ వాంఛల సారంగానే మిగిలిపోతుందని వేదన చెందుతాడు కవి.

దీవులలో ద్వీపకల్పాలలో వర్ణంలో, వర్గంలో, కులంలో అన్నింటా కనపడే అమ్మ మౌలిక స్వరూప స్వభావాలను, అద్వితీయ రూపసారాలను, ఆమె జన్మ సౌందర్య రసధ్వనులను ఈ 'తొలెరుక' కావ్యంలో శక్తివంతంగా కవిత్వీ కరించాడు. 'ఛాయరాజ్' శ్రమైక జీవన సౌందర్యాన్ని

'తొలెరుక' జన్మకావ్యం,
రచన: ఛాయరాజ్,
పేజీలు: 32, వెల: రూ. 15,
ప్రతులకు: మైత్రీబుక్ హౌజ్,
విజయవాడ.

కవితావస్తువుగా స్వీకరిస్తూ సమకాలీన సాహిత్యరంగంలో 'దీర్ఘ కవితా ఉద్యమ ప్రవాహంగా గుర్తింపబడిన ఛాయరాజ్ ఈ కావ్యాన్ని హృదయ సంబంధ భావాభినివేశంతో మేథోజనిత హేతుదృష్టిని మేళవిస్తూ 'మాతృగీత'లా మలిచారు. వేద కాలంనించి అనుశృతంగా ప్రవహిస్తున్న అమ్మ 'అమృతతత్వ' విశేషాల్ని, ప్రాకృతిక పరిణామాల వికాసంతో ముడిపడి ఉన్న అమ్మ మౌలిక స్వభావాల్ని సోదాహరణంగా చెపుతాడు. ఆయా సందర్భాలలో పేర్కొనబడ్డ పదాలకి, చారిత్రక ప్రదేశాలకు 'ఫుట్‌నోట్సు' ద్వారా అర్థ వివరణనిచ్చి కావ్య ప్రయోజనాన్ని ఇనుమడింప చేస్తాడు కవి. ఈ మహా ప్రయోజన శబ్దార్థాల ధ్వనిలో మానిషాదరసం నించి మహాప్రస్థానం దాకా సాగిన శబ్ద చైతన్యక్రమాన్ని వినిపిస్తూ ఆలోచింపజేస్తాడు. చారిత్రక సాక్ష్యాలోంచి వంశధారై ప్రవహించిన 'అమ్మ' జలధిని, ఆమె సప్తవర్ణ సౌందర్యాలను కళ్ళముందు నిలబెడతాడు.

ఈ ధారలో విషయ సంలగ్నతను బట్టి వేద పురాణ ఇతిహాసాలనుండే కాక గోధ్రా గుజరాత్ మారణకాండల దాకా సాగిన సమకాలీన సందర్భాలను కూడా చేర్చి ఈ దీర్ఘకవిత ప్రయోజనాన్ని నిటబెట్టే దిశలో సాగుతాడు కవి. ఉద్వేగంలోనూ ఉత్సాహంలోను పదాల సౌకుమార్యం, అర్థాల అన్వయం భంగపడకుండా కవిత్వాన్ని అల్లడంలో కృతకృత్యతను సాధించాడు ఛాయరాజ్. **"వింతపరిసరాలకు/ స్వంతమైపోయిన ఆకాశానివి నువ్వు /ఉదుతకు పలకరింతవు నువ్వు"** అంటూ అమ్మ బాల్యాన్ని అపురూపంగా కళ్ళ ముందుంచుతాడు.

"శిశుదశనుండి / చితాగ్నిలలో ఎముకలు చిటపటాపేలుతున్న క్షణం వరకూ ఆమె యుగజీవితంలోని శ్రమ సంబంధ బాంధవ్యాల స్వరముదుల్ని / ఆమె ప్రేమ అచ్చులలోని చెమట చుక్కల పుంతలను / కాలబీభత్స సూచికలను మన అవగాహనకు, ఆలోచనకు అందిస్తాడు. అమ్మ భావనకు సంబంధించిన అపురూపమైన అంశాలను, పదార్థ వికాస నేపథ్యాన్ని, సమాజ లక్షణాల్ని, ఆమె ఆసక్తికర రూపాన్ని ఎదుగుదలనూ సవివరంగా చర్చించిన ఈ 'తొలెరు[...] కావ్యంలో కవి తొలిపలుకులు క[...] అవగాహనా పరిణతిని నిరూపిస్తాయి.

"ఒక మెరువు మెరిసి ఆ[...] **చిరునవ్వును నందుకుంది / మెడను[...] తొడల వరకు ఒక మహోధృత న[...] చుట్టుకుంది"** అంటూ (పే.13) అ[...] ఆవిర్భావాన్ని వర్ణించిన తీరులో వైవిధ్య[...] మనని అలరిస్తుంది.

"నా పొట్ట నిండా పాలపుంత / కపాలం నిండా కావ్యచింత ధ[...] నన్నెక్కుతున్నట్టుంది / ధార న[...] దిగుతున్నట్టుంది" లాంటి పంక్తుల[...] రెండవ ప్రకరణంలో చిక్కని కవిత్వ[...] కమ్ముకుంటాడు. సామాజికం[...] సాగుతున్న వ్యవస్థీకృత దుర్మార్గా[...] ఎండగడుతూ **"ఆమె విశ్వగర్భ భ[...] గర్భాశయ / మగ దండయాత్రల ఆడ క[...] గర్భ / అండాల వ్యాపారుల పిండ హత్య[...] గర్భ"** అంటూ కదిలించేలా చెబుతా[...] మూడవ ప్రకరణాన్ని మాతృభా[...] ప్రకరణంగా తీర్చి ఆమె పాలభాష/ ప్రపంచాన్నే రచించింది. (పే.21) అం[...] **అమ్మా! నీ భాషకావాలి నిప్పు[...] చెరగటానికి** అంటూ తపిస్తాడు.

సీత, కుంతి, వాసవదత్త, శకుంత[...] వసంతసేన, గోర్కి అమ్మ, గురజా[...] మధురవాణి, శివసాగర్ అమ్మ, స్త్రీవ[...] నీలిమేఘాలు లోని స్త్రీ జన్మ సౌంద[...] రసధ్వనులను తలపులోనికి తెస్తూ అమ్మ[...] భరించే ఆవేశాలతో 'ఈ తొలెరు[...] కావ్యాన్ని "మాతృగీత" గా మలిచి అమ్మ[...] అక్షర నీరాజనం పట్టాడు ఛాయరాజ్.

-వర్ఘుల శివకుమా[...]

స్వీకారం



సోషలిజం విజయాలు-విచ్ఛిన్నాలు
రచన: తెలికపల్లి రవి
వెల: రూ. 25/-
పేజీలు: 85/-
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

సోషలిజం నిర్మాణం ఒక సంక్లిష్ట సుదీర్ఘప్రక్రియ. మానవ చరిత్రలో ప్రతి వ్యవస్థా నిలదొక్కుకోవడానికి చాలా కష్టాలు పడింది. పరిణామ క్రమం ఎప్పుడూ సరళరేఖలా సాగలేదు. పురోగమనం, వంకరటింకర మలుపులు, వెనకంజలు, మళ్ళీ ముందుకు పోవడం చరిత్ర పొడుగునా కనిపించే సత్యం. అభివృద్ధిపట్ల గతి తార్కిక అవగాహన సారాంశమే అది. ఈ ఎగుడుదిగుళ్ళు సోషలిజానికీ వర్తిస్తాయి. అయితే పెట్టుబడిదారీ విధానంలోని అసమానతలకు, దోపిడీ పీడనలకు సమాధి కట్టగలిగిన వ్యవస్థ అదే. ఈ అనుభవాలు సోషలిజం కోసం పోరాడేవారికి మరింత దీక్షనిస్తాయి తప్ప నీరాసపరచలేవు.

పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలను, వాదనలను విమర్శనాత్మకంగా పరిశీలించి, ఇదే అంశంపై వామపక్షాల కృషిని కూడా విశ్లేషించింది ఈ పుస్తకం. ఈ రెండు పాయల మధ్య ఉమ్మడి అంశాలను వివరించడంతో పాటు అవి పరస్పర సంబంధాన్ని అభివృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకతను ఈ పుస్తకం స్పష్టం చేస్తుంది.



పర్యావరణ వాదం
రచన: అర్చునా ప్రసాద్
వెల: రూ. 35/-
పేజీలు: 87/-
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీ[...]

గోదావరి లోయ ఆదిలాబాద్

ఉవ్వెత్తున ఎగిసిపడే జలపాతాలు... హోరున ప్రతిధ్వనించే అలల సవ్వడులు... కనులవిందైన అభయారణ్యాలు... పులుల గాండ్రింపులు... కొత్త వెలుగుల్ని విరజిమ్మే నల్లరేగడి నేలలు... ఆప్యాయంగా ఆదరించే పల్లెసీమలు... గోదావరి నదీమ తల్లిని సాదరంగా తెలుగు వాకిటకు అహ్వానిస్తున్న స్వాగతతోరణంగా ఆదిలాబాద్ జిల్లాను అభివర్ణించవచ్చు.


పొచ్చెర జలపాతం

సి.హెచ్.వి.వి. రఘుబాబు

గోదావరి నుంచి ఆవిర్భవించిన ప్రాణహితను ఇమిడ్చుకున్నదీ జిల్లా. కొయ్య బొమ్మలకు సైతం ప్రాణప్రతిష్ట చేసే కళాకారులు ఇక్కడే ఉన్నారు. నల్లబంగారాన్ని అందించే బొగ్గు గనులూ ఇక్కడే ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని చూడదగ్గ ప్రదేశాల వివరాల్లోకి ఒక్కసారి వెళదామా!

బాసర

అక్షరాల అధిదేవత, జ్ఞానప్రదాయిని సరస్వతీదేవి వెలసిన పుణ్యభూమి ఈ గ్రామం. అక్కడి వాతావరణం ఎంతో దివ్యంగా ఉంటుంది. బాసరకు వేదవ్యాసుడి వల్లే ఆ పేరు వచ్చిందని చెబుతారు. తొలుత ఇది వ్యాసపురిగా ఉన్నా అనంతర కాలంలో ఇది బాసరగా ప్రసిద్ధి చెందింది. నిజామాబాద్ పట్టణానికి 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న బాసరలో తరచూ ఉత్సవాలు జరుగు తుంటాయి. శివరాత్రి, వ్యాస పూర్ణిమ, వసంతపంచమి, దసరా నవరాత్రుల సందర్భాల్లో ఇక్కడకు యాత్రికులు తరలిరావడంతో బాసర ప్రాంతంలో బ్రహ్మాండమైన పండుగ వాతావరణం కనిపిస్తుంటుంది. వేదవతిశిల, అష్టతీర్థం బాసరలో దర్శించాల్సిన ఇతర ప్రదేశాలు. హైదరాబాద్ నుంచి బయలుదేరి నిజామాబాద్ మీదుగా ఐదు గంటల్లో బాసర చేరుకోవచ్చు. ఇక్కడకు వచ్చే యాత్రికులకు సౌకర్యాలు కల్పించేందుకు పర్యాటక శాఖ 'పున్నమి' వసతి గృహాన్ని కూడా నిర్వహిస్తోంది.

జైనాథ్

ఆదిలాబాద్‌కు 21 కిలోమీటర్ల దూరంలో ఉన్న జైనాథ్ అతి ప్రాచీనమైన గ్రామం. పల్లవరాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు చెబుతారు. ఇక్కడొక ప్రాకృత రాజశాసనం లభ్యమైంది. అందులో 20 శ్లోకాలు ఉన్నాయి. ఇక్కడి ఆలయాల్లో జైనవాస్తు శైలి ప్రభావం ఉంటుంది కనుక ఇది జైనాథ్‌గా మారింది. ఇక్కడ ఉన్న లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని ఎందరో యాత్రికులు సందర్శిస్తుంటారు. కార్తీక శుద్ధ అష్టమి నుంచి బహుళ సప్తమి (అక్టోబరు-నవంబర్) వరకూ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. దూర ప్రాంతాల నుంచి ఈ ఉత్సవాలకు యాత్రికులు వస్తుంటారు.

కుంతల జలపాతం

45 మీటర్ల ఎత్తు నుంచి పడే ఈ జలపాతం చూపరుల్ని అమితంగా ఆకట్టు కుంటుంది. దీన్ని కడెం జలపాతం అని కూడా పిలుస్తారు. చలికాలంలో జలపాతపు అందం పదింత లవుతుంది. శరత్ కాలంలో పండు వెన్నెలలో ఈ జలపాత దృశ్యాలను చూస్తే మనస్సుకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. పర్యాటకులతో ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది.


జైనాడ్‌లో ఆలయం

పొచ్చెర జలపాతం

ఆదిలాబాద్‌కు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొచ్చెరలో మరో జలపాతం ఉంది. ఇక్కడి నీటిధారలు 20 కిలోమీటర్ల ఎత్తు నుంచి పడిపోతూ ఉంటాయి. చలికాలంలో మంచు పడుతూ ఉండగా పొచ్చెర జలపాతం అందాలను చూస్తే అద్భుతమంతా ఇక్కడే దాగి ఉందా అన్న అనుమానం కలుగుతుంది. ఇక్కడకు వచ్చే పర్యాటకుల కోసం అందు బాటులో ఉండేందుకు పర్యాటక శాఖ 08734-242259 టెలిఫోన్‌ను సిద్ధంగా ఉంచింది. ఈ నెంబరుకు ఫోన్ చేస్తే యాత్రికులకు అన్ని సౌకర్యాలను వీరు కల్పిస్తారు.

నిర్మల్

కొయ్యబొమ్మల పేరెత్తగానే కొండపల్లితో బాటు నిర్మల్ పేరు గుర్తుకు వస్తుంది. హైదరాబాద్-నాగపూర్ జాతీయ రహదారిపై ఉన్న ఈ పట్టణంలో ఎంతో మంది అద్భుత కళాకారులు ఉన్నారు. వీరు మెత్తని కలపను వాడి పలు రకాలైన బొమ్మల్ని, పెయింటింగ్స్‌ను తయారు చేస్తారు. పళ్ళు, జంతువుల, బొమ్మల తయారీలో నిర్మల్ ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. గతంలో నిజాం నవాబు ఆధ్వర్యంలో పనిచేసిన కొందరు ఫ్రెంచి ఇంజనీర్లు ఇక్కడొక కోటను నిర్మించారు. ఆదిలాబాద్ వచ్చిన వారెవరైనా నిర్మల్ బొమ్మలను వెంట తీసుకుని వెళ్ళకుండా ఉండలేరనేది నగ్నసత్యం.

డొక్రా

ఇదొక అపురూపమైన గిరిజన లోహకళ. జిల్లాలోని ఉషగాన్ గ్రామం ఈ లోహ కళానిలయం. లోహకళా కారులు పక్షుల్ని తయారు చేస్తారు. జంతువుల్ని నిర్మిస్తారు. ఈ కళలో మూస పద్ధతి ఉండదు. చక్కని సృజనాత్మకత కన్పిస్తుంది. వీటిని చూడడానికి దూరప్రాంతాల నుంచి సైతం యాత్రికులు వచ్చి ఈ కళలను ప్రోత్సహిస్తారు.

ప్రాణహిత

గోదావరి ఉపనది ప్రాణహిత ప్రవహించే ప్రాంతంలో అభయారణ్యం ఉంది. ప్రాచీన శిలాజాలు, ఇతర అవశేషాలు, చరిత్ర పూర్వయుగకాలం నాటి తలపుల్ని తెలుసుకోవాలనుకునే వారు ప్రాణహిత అభయారణ్య ప్రదేశాన్ని తప్పక సందరర్శించాలి. ఎలుగుబంటి, అడవిపిల్లి, పులి, సివంగి, అడవి కుక్కలు, హైనా వంటి రకరకాల జంతువులు అభయారణ్యంలో విహరిస్తూ ఉంటాయి. రకరకాల బాతులు, ఇతర పక్షిజాలం ఇక్కడ తిరుగాడుతుంటాయి. అభయారణ్యం ఒక పక్క భయం, మరో పక్క ఏదో తెలియని అనుభూతి పర్యాటకులకు మరచిపోలేని తీయని జ్ఞాపకాలను మిగులుస్తాయి.

కవాల్:

మంచిర్యాలకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కవాల్‌లో 893 చదరపు కిలోమీటర్ల వైశాల్యం విస్తరించిన ఒక అభయారణ్యం ఉంది. అరిచే జింక, చిరుతపులి, సాంబార్ వంటి జంతువులు, అందమైన అరుదైన పక్షులు ఇక్కడ కన్పిస్తాయి. అలీనగర్, దొంగపల్లి గ్రామాల్లో రెండు ఎత్తయిన టవర్లు నిర్మించారు. వీటి ఆధారంగా అభయారణ్యాన్ని వీక్షించవచ్చు. ఈ ప్రాంతంలో కన్పించే సూర్యోదయ, సూర్యాస్తమయాలు అత్యద్భుతంగా ఉంటాయి. వీటిని వర్ణించేందుకు మాటలు కూడా చాలవు. అందమైన అభయారణ్యాలు, ఆదివాసీ సంస్కృతి విలసిల్లింది ఇక్కడే. పర్యాటకుల మనస్సును రంజింప చేస్తాయనడానికి ఇవే మంచి ఉదాహరణలు.

అంగవైకల్యం అధిగమించి...

ఆర్తులను ఆదుకోవడమే కళాసేవగా...

ఆయన వృత్తి పాఠ్యబోధన ... అధ్యాపకునిగా కళాశాలలో విద్యార్థులను అంకితభావంతో తీర్చిదిద్దుతూనే సామాజిక రంగంవైపు దృష్టి సారించారు ... అర్తులను ఆదుకుంటూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు ... అంగవికలాగుంలను ఆదుకోవడంలో, వారికి అండదండగా నిలవడంలో ఆయన అరుదైన రికార్డు సృష్టించారు ... ఆయన సేవలకు అరుదైన పురస్కారం కూడా లభించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఒకే సంవత్సరంలో ఆయనకు నాలుగు అవార్డులు అందచేసింది ... అదికూడా ఒకే రోజు ఒకే వేదికపై ... 169 దేశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'లయన్స్' చరిత్రలోనే అది అరుదైన దృశ్యం ... ఆ గౌరవానికి పాత్రుడైన వ్యక్తి నూతలపాటి వీరప్రకాశ్!

గుంటూరు జి.సి.ఎస్.ఎస్ జూనియర్ కళాశాలలో. రాజనీతిశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న 'నూతలపాటి' చదువుకునే రోజులనుండే సంఘసేవపై దృష్టి సారించారు. తల్లిదండ్రులు రామలక్ష్మమ్మ, భద్రయ్యల సహకారంతో ఏడవ తరగతి నుండే సామాజికసేవ ప్రారంభించిన ఆయన క్రమేణా ఆ రంగంతో మమేకమయ్యారు. లయన్స్ క్లబ్ సభ్యునిగా ఈ కృషి మరింత రాణించింది. ప్రస్తుతం అంతర్జాతీయ గుర్తింపునకు నోచుకుంది. గుంటూరు జిల్లా నిమ్మగడ్డవారి పాలెంలో పుట్టిన నూతలపాటి వీరప్రకాష్ పెదవడ్లపూడి ఆర్.సి.ఎం స్కూల్‌లో చదువుతున్న రోజుల్లోనే అవిటితనం అభివృద్ధికి ఆటంకం కాదని నిరూపించారు. హైస్కూల్‌స్థాయిలోనే విద్యార్థి నాయకుడిగా పేరుపొందాడు. కళాకారుడిగా రాణించాడు. ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు అంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఆ అభిమానంతోనే హైదరాబాద్‌కు వెళ్లి ఏకంగా సినీరంగంలో కొంతకాలం పనిచేశాడు. "మహాత్ముడు", "సిరిసిరిమువ్వ", "పెళ్లి కానిపెళ్లి" తదితర సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న సందర్భంలోనే అక్కినేని నాగేశ్వరరావు చేసిన సూచన మేరకు తిరిగి గుంటూరుకు తిరిగివచ్చి జెకెసి కళాశాలలో చేరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఎ చేశారు. డిగ్రీ చదువుతున్నప్పుడే 1977వ సంవత్సరంలో సంభవించిన పెనుతుపాన్ ఆయనలో దాగివున్న సేవాతత్పరతను తట్టి లేపింది. అమరావతి పరిసర ప్రాంతాల్లో నిర్వాసితులైన వారికి అనితరసాధ్యమైన రీతిలో సహకారం అందించాడు.

అక్కినేని నుండి అవార్డు అందుకుంటున్న నూతలపాటి

వికలాంగుల వైపు ...

సహజంగానే ఆయన దృష్టి వికలాంగుల వైపు మళ్ళింది. "నా మాదిరి ఇబ్బందులు పడుతున్నవారికి ఆలంబనగా నిలవాలనుకున్నా... దాని కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డా ... ఒక్కోసారి అవమానాలూ ఎదుర్కున్నా... నాకు ఎందరో సహకరించారు ... పేద, మధ్య తరగతి కుటుంబానికి చెందిన నేను ఏదైనా సాధించానంటే అది అందరూ అందించిన సహకారమే ... వారందరికి నా కృతజ్ఞతలు" అంటూ వినయంగా చెబుతారు 'నూతలపాటి'. వికలాంగుల కోసం ఆయన రాష్ట్రస్థాయిలోనే ఒక సంఘం ఏర్పాటు చేశారు వాల్తేరులో మొదటి రాష్ట్ర స్థాయి వికలాంగుల సభ నిర్వహించారు. ఆ సంఘం చేసిన కృషి, పోరాటం ఫలితంగానే వివిధ రంగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు సాధ్యమయ్యాయి. ఆ కృషిలో భాగంగానే ఎంతోమంది వికలాంగులకు పబ్లిక్ టెలిఫోన్ బూత్‌ల కేటాయించేలా చెయ్యడం, ధృవీకరణ పత్రాల సక్రమంగా అందేలా చూడటం చర్యలు తీసుకున్నారు ఈ కృషిని గుర్తించిన అప్పటి జిల్లా కలెక్టర్ అర్జునరావు 'బెస్ట్ సోషల్ వర్కర్' అవార్డును అందచేశారు. దక్షిణ భారత అంగవికలాంగుల సంస్థ వీరప్రకాష్‌ను ఆహ్వానించి మరీ సభ్యత్వం ఇవ్వడం ఒక విశేషం.

'లయన్'గా ...

1982 ... 83వ సంవత్సరంలో లయన్స్‌క్లబ్‌లో ఆయన సభ్యత్వం పొందారు. ఎ.ఎస్. కృష్ణ వీరప్రసాద్‌ను లయన్స్‌క్లబ్‌వైపు ఆకర్షింపచేశారు తన సేవాతత్పరతకు 'లయన్స్' అండ తోడు కావడంతో జిల్లాలో ఆయన పలు కార్యక్రమాలను చేపట్టారు స్వగ్రామమైన నిమ్మగడ్డవారిపాలెంలో ఉచిత నేత్ర శిబిరం నిర్వహించడం, ఆంధ్ర పాఠశాలని దత్తత తీసుకుని ఆ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అంగవికలాంగులకు, గుడ్డివారికి చేతికర్ర

వికలాంగులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో నూతలపాటి

లయన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకుంటున్న నూతలపా

బాధితులకు వస్తువులను పంపిణీ చేస్తున్న నూతలపాటి

నిప్పించడం, వేమూరు, ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వికలాంగులదరికి సైకిల్లిప్పించేలా చెయ్యడం, చెవిటి మిషన్లు, కర్రలు అందేలా కార్యక్రమం 93 శాతంమందికి పైగా ఇప్పటికే ఇవ్వడం ఆయన చేసిన కృషికి నిదర్శనం. జిల్లాలో దాదాపు 1500 మంది వికలాంగులకు ట్రైసైకిళ్లు ...దాదాపు 1000 మందికి కృత్రిమకాళ్లు, మరో వెయ్యి మందికి చేతికింద కర్రలు, దాదాపు 500 మందికి వీల్‌చైర్లు ఇవి అంకెల్లో ఆయన చేసిన సేవా కార్యక్రమాల్లో కొన్ని మాత్రమే...! ఇక తన స్వగ్రామం నిమ్మగడ్డవారి పాలెంలో 'పైకి' కనపడని ఎన్నో కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. జన్మభూమి పథకం కింద మార్జిన్ మనీ 35వేల రూపాయలు భరించి తల్లిదండ్రుల పేరిట రోడ్డు వేయించారు. నూతలపాటి వీరప్రకాశ్ సేవా కార్యక్రమాల్లో ఇవి కొన్నే ... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో...! ఈ కృషికి గుర్తింపుగానే ఆయనకు ఎన్నో అవార్డులు లభించాయి. లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ నేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు. వీటిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆయన ఈ ఏడాది అక్టోబర్ 23న ఒకే రోజు లయన్ ఆఫ్ ది ఇయర్, ప్రెసిడెంట్ లీడర్ షిప్ అవార్డు, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ అవార్డు,అవుట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అవార్డులు అందుకున్నారు. సేవా రంగంలో ఇంత కృషి చేస్తూ వున్నా ఆయన పనిచేస్తున్న జిసిఎస్ఎస్ జూనియర్ కళాశాలలో అందరికన్నా ముందు వచ్చే అధ్యాపకుడుగా, చిత్తశుద్ధితో, అర్థమయ్యేలా పాఠాలు బోధించే గురువుగా గుర్తింపుకూడా వుండటం విశేషం.

-ప్రజాశక్తి గుంటూరు ప్రతినిధి

మెదళ్లలో దొంగలు పడ్డారు

నాశనం...సర్వం వినాశనం
ఏం మిగిలింది?...మనదంటూ
మిగిలిందేవిటి?

బజారు కెళ్లి వెదికాను
బాధల పార్శ్వం ఒకవైపు
భాగ్యవంతుల భోగం మరోవైపు
నడిమద్దెన సర్వం మాయనే బాకాలొకవైపు
తల విదిలించి ఇంటికొచ్చిపడ్డాను

సిచ్చునొక్కానో లేదో
మా చిన్నదాని ఒంటిపై నిక్కరంతలేని బట్టలు
అవీ పీలికలూ పీలికలూ
మందపాటి మేకప్పుల
మత్తెక్కింపుల మందహాసాల
బుల్లితెర మగువలు
ధబాలున మరోటి నొక్కాను
హారోం హరహర
పాములు మాట్లాడుతున్నాయ్
మంత్రాలకు చింతకాయలు రాలుతున్నయ్
మానవ జన్మంతా మహిమలేనంటున్నయ్
ఇహానికీ పరానికీ మధ్య శిలువలేస్తున్నయ్
ఆడాళ్లు జుట్లు పట్టుకొంటున్నారు
ఎత్తుల జిత్తుల నడుమ పాపం
మగాళ్లు ఎర్రి మొఖాలేసుకుంటున్నారు
చెమటలు పట్టి ఛానళ్లు మార్చాను
ఏది నొక్కినా ఏమున్నది గర్వకారణం
సమస్తం మహిళావిలన్ల మహిమల
చర్వితచరణం

లాభం లేదని పెద్ద తెరనాశ్రయించాను
జ్యోతిని జ్వాలగ మార్చే ప్రేమ



తీరుమార్చి ఏమార్చే ప్రేమ
అన్ని కథలూ ఈ చట్రంలోనే
అటు మార్చి ఇటు
ఇటు మార్చి అటు
తననే ప్రేమించిందనొకడు
ప్రేమించలేదేమని మరొకడు
ప్రతీ షో లోనూ నడితెరపై
నరుకుతున్నాడు రక్తం ఒంపుతున్నాడు

దిక్కుతోచక అష్టదిక్కులూ వెదికాను
పబ్‌లూ క్లబ్‌లూ
జోగుతూ...తూగుతూ...ఊగుతున్నాయ్
చెట్లూ పుట్టలూ...మోసపోయిన అమ్మాయిల
దేహాలు శవాలై ఊగులాడుతున్నాయ్

ఏమిటీ మార్పు
ఎవరిచ్చిన తీర్పు
ఎయిడ్స్ వైరస్‌లా
ఇంతలా నాశనం చేస్తున్నదెవరు
మెదడును తొలిచి
నా సంస్కృతినీ సంస్కారాన్నీ
దొంగిలిస్తున్నదెవరు

అర్థమైందిపుడు
దేశంలోనే కాదు
మెదళ్లలోనూ దొంగలు పడ్డారు
విదేశీ సంస్కృతి విచ్చుకత్తులతో
విరుచుకుపడుతున్నారు
నిలువరించే సాంస్కృతిక చైతన్యం
విచారించే ప్రజాకోర్టు కావాలి
లేకుంటే నాశనం...సర్వం వినాశనం

-సింధు

ADVOCATE

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

మా స్థలం మాకు చెందాలంటే...

మా ఇంటి ముందర 118 గజాల ఓపెన్ ప్లాట్ ఉంది. మా తండ్రి మరియు అతని సోదరులు మా దాయాదుల దగ్గర కొంత డబ్బును అప్పుగా తీసుకొన్నారని, బాకీ కింద రూ.2 లక్షల విలువ గల బాండ్ పేపరుపై మా తండ్రి, అతని సోదరుల సంతకాలు తీసుకొన్నారు. అప్పు గురించి అని బాండ్ పేపర్‌పై సంతకాలు తీసుకొని ఇప్పుడు భూమి అమ్మినట్లు ఆ బాండ్ పేపర్ చూపిస్తున్నారు. మేము ఆ ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించడానికి ప్రయత్నించగా, ఈ ప్లాటును మీ తండ్రి సోదరులు మాకు అమ్మినారని 1982వ సంవత్సరానికి సంబంధించిన 2 లక్ష రూపాయల బాండ్ పేపరు చూయించినారు. ఇదేమిటని మేము అడగ్గా వారి ఇష్టంతోనే మాకు అమ్మినారని చెప్పుకున్నారు. ఇన్ని సంవత్సరములు ఈ విషయం బయటపెట్టకుండా, మా ఇద్దరు చిన్నాన్నలు చనిపోయిన తరువాత బాండ్ పేపర్స్ చూయిస్తున్నారు.

1982 వ సంవత్సరానికి సంబంధించిన ఆ బాండ్ పేపర్ ఎన్ని రోజుల వరకు చెల్లుతుంది. వారు ఇప్పటి వరకు గ్రామపంచాయతి రిజిస్ట్రేషన్ గాని, గవర్నమెంట్ రిజిస్ట్రేషన్‌గాని చేయించలేదు.

ఒకవేళ ఇప్పుడు ఈ ప్లాటును మేము మా పేర రిజిస్ట్రేషన్ చేసుకుంటే చెల్లుతుందా?

శ్రీసాయి తేజ,
మహబూబ్‌నగర్.

రూ. 2లక్షల విలువగల బాండు పేపరు అంటున్నారు. బాకీ ఇచ్చేటప్పుడు ఎవరైనా ప్రోనోటుగాని, బాండుగాని వ్రాయించుకోవడం, సంతకాలు తీసుకోవడం రివాజు. కాని బాకీ తీర్చేసమయంలో బాండు మీద సంతకాలు తీసుకున్నారంటున్నారు. అది నమ్మేవిధంగా లేదుకదా. వారు చూపించే బాండుపేపరు వారి ప్రకారం (భూమి అమ్మకం దస్తావేజు), సాక్షులు, వగైరా దీన్ని బట్టి ఉంటుంది. అమాయకంగా సంతకాలు పెట్టామని చెప్పినా కోర్టునమ్మకపోవచ్చు. 1982లో వ్రాసిన కాగితం మూడు సంవత్సరాలవరకు చెల్లుబడిలో ఉంటుంది.

పట్టాదారు పాసుపుస్తకాలు పొందండి

మా తాత (నాన్న నాన్నకి ముగ్గురు కొడుకులు. వారిలో చిన్నవాడు మా నాన్న. మా తాత మా తండ్రి చిన్నతనంలో ఉన్నప్పుడే మరణించాడు. మా తాత చనిపోవుటవల్ల పెద్దవారైన మా పెద్దనాన్నలు బాధ్యతలు స్వీకరించారు. ఉన్న పొలమును వారి పేర్ల మీద రాయించుకున్నారు. కొన్ని సంవత్సరముల తర్వాత మొత్తం ఆస్తిని (పొలమును) సమాన భాగాలుగా ముగ్గురు పంచుకున్నారు. ఎవరి పొలమును వారే దున్నుకొనుచూ జీవనం సాగించేవారు. మా భాగానికి వచ్చినటువంటి భూమిని నా చదువులకోసం మా నాన్న అమ్మదలుచుకొన్నాడు. కొనేటువంటి వారు వచ్చినా మా రెండవ పెద్దనాన్న నేను భూమిని రిజిస్ట్రేషన్ చేపియ్యను. అని అనుట వలన కొనేవారు వెనక్కి వెళుతున్నారు. మరియు ఈ భూమి మా పేరు మీద ఉంది. మాకే చెందుతుంది అని అంటున్నారు. ఆ భూమిని మేము అమ్ముకునే విధం తెలియచేయగలరు.

జి. రామమోహన్‌రెడ్డి (టి.టి.సి)
కర్నూలు.

మీ నాన్నగారికి ఆస్తి వారి తండ్రి నుండి వారసత్వంగా వచ్చింది. కావున వారసత్వపు ఆస్తిగా ఉన్నందున ఆ భూములకు దస్తావేజులు ఏమి ఉండి ఉండవు. పట్టాదారు పాసుబుక్‌లు మాత్రం ఉండి ఉండవచ్చు. మీరు మీ నాన్నగారు ఎం.అర్.ఓ గారిని కలిసి దరఖాస్తు చేసుకుంటే వారి పుస్తకాల్లో సరిచేసి మీకు పాసుపుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. దాంతో మీ ఆస్తి మీ పేరుమీద ఉంటుంది. కాబట్టి వాటిని రిజిస్ట్రేషన్ చేయాల్సిన పని ఉండదు. మీ నాన్నగారు అమ్ముకోవచ్చు.

ఇంప్లిమెంట్ పిటీషన్

నాకు సమ్మక్క సారక్క అను యింజనీరింగ్ వర్క్ షాపు పెట్టుకొనుటకు 2001లో నెలకు 700/-రూ.లకు బ్యాంక్ ఎంప్లాయ్ ఇంట్లో రూం కిరాయికి యిచ్చినారు. 3 సం॥లు ఎగ్రిమెంటు మాటతో మధ్యవర్తుల ద్వారా యిచ్చియున్నారు. నెల నెల అదె తీసుకుంటున్నారు. ఇంటి ఓనర్స్ 2002 సం॥న హెచ్చు రెంటుకు ఆశించి వేరేవారికి నా రూం ను యివ్వటానికి పూనుకొన్నాడు. నా వర్క్ షాపు మిషనరీ ఐటమ్స్ దౌర్జన్యపూరితముగా రోడ్డున పడవేశాడు. నాకు తీరని నష్టము కల్గించారు. ఆ తదుపరి భద్రాచలం మొబైల్ కోర్టువారు. నాకు మరల వర్క్‌షాపు నడుపుకొనుటకు ఇంటెరం ఆర్డరు ఇచ్చియున్నారు. కేసు ఫైనల్ జడ్జిమెంట్ వచ్చేవరకు యిచ్చియున్నారు. కోర్టు తీర్పుకి వ్యతిరేకంగా ఇంటి వోనర్సు నావర్క్ షాపుకు సంబంధించిన ఎ.పి. ట్రాన్స్‌కో మీటర్. తొలగించి దాచుకొని యిప్పటి వరకు యిబ్బంది కల్గించియున్నారు. గావున మీ న్యాయసలహా సహాయం చేయగలరు.

పి. లక్ష్మణరెడ్డి,
భద్రాచలం

మీరు రెంటు కంట్రోలు ఆక్ట్ క్రింద కోర్టులో దావా వేసినారు. మీరు కోర్టువారినుండి ఈపాటికే తగు ఉత్తర్వులు పొందిఉన్నారు. కావున అది ఇంప్లిమెంట్ అయ్యేట్టు చూసుకోండి. మీ న్యాయవాదిగారిని సంప్రదిస్తే సరిపోతుంది. ఇంప్లిమెంట్‌కోసం మళ్లీ కోర్టులోనే పిటిషన్ వేయించండి.

రవ్వ పుడ్డింగ్

కావలసిన వస్తువులు:

బొంబాయి రవ్వ	:	అర కప్పు
పాలు	:	రెండు కప్పులు
కొబ్బరికోరు	:	అర కప్పు
జీడిపప్పు	:	ఐదు గ్రాములు
బాదం పప్పు	:	ఐదు గ్రాములు
కిస్‌మిస్	:	ఐదు గ్రాములు
యాలకులు	:	నాలుగు
పంచదార	:	ముప్పావు కప్పు
నెయ్యి	:	అర కప్పు

తయారుచేసే విధానం: పాలు ఒక గిన్నెలో పోసి మరగనివ్వాలి. బొంబాయి రవ్వను కొంచెం నెయ్యి వేసి దోరగా కమ్మటి వాసన వచ్చే వరకు వేయించాలి. పాలు కాగాక రవ్వ, పంచదార పోసి కలియబెట్టాలి. అందులో కొబ్బరి కోరు కలపాలి. ఒక పళ్ళానికి నెయ్యి రాసి ఉంచుకోవాలి. మిగిలిన నెయ్యి, జీడిపప్పు, కిస్‌మిస్, బాదం పప్పు వేసి కలిపి దించుకోవాలి. నెయ్యి రాసిన పళ్ళెంలోకి పోయాలి. చాకుతో మనకు కావలసిన ఆకారంలో ముక్కలు కోసుకోవాలి.

సగ్గుబియ్యం గారెలు

కావలసిన వస్తువులు:

పెరుగు	:	రెండు కప్పులు
బియ్యంపిండి	:	ఒక కప్పు
సగ్గుబియ్యం	:	ఒక కప్పు
క్యారెట్ తురుము	:	అర కప్పు
కొత్తిమీర	:	ఒక కట్ట
వేరుశనగపప్పు	:	పావు కప్పు
కరివేపాకు	:	రెండు రెబ్బలు
పచ్చిమిర్చి	:	నాలుగు
ఉల్లిపాయ	:	పెద్దది ఒకటి
జీలకర్ర	:	ఒక టీ స్పూన్
ఉప్పు	:	తగినంత
నూనె	:	వేయించడానికి తగినంత

తయారుచేసే విధానం: పెరుగు పుల్లగా ఉండాలి. సగ్గుబియ్యాన్ని మూడు గంటలు ముందుగా పెరుగులో నాన బెట్టాలి. అందులో బియ్యం పిండి, ఉప్పు, సన్నగా తరిగిన కొత్తిమీర, పచ్చి మిర్చి ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, వేయించి పొట్టు తీసిన వేరుశనగ పప్పు, జీలకర్ర, క్యారెట్ తురుము, సన్నగా తరిగిన కరివేపాకు వేసి గారెల పిండిలా కలపాలి. ఈ పిండిని ఓ పాలిథిన్ పేపరు మీద గారెల్లా చేసుకొని నూనె కాగిన తరువాత వేయించాలి. ఈ గారెలను చాలా సులువుగా చేసుకోవచ్చు.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్
- కొత్త కోర్సుల వివరాలు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి.న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'మాథ్స్ స్కిల్స్'
- పోటీ పరీక్షల మెటీరియల్, మోడల్ పేపర్స్
- కెరీర్ గైడెన్స్
- ప్రతివారం ఓ ప్రత్యేక సమాచారం
- 'వ్యక్తిత్వవికాసం'

దీపిక

చందాదారులుగా చేరండి
సమాచారం
మీ ముంగిట నిలుస్తుంది

ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే
ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

అమూల్యమైన సమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ.150లు, పోస్టు ద్వారా రూ.160లు
అర్థసంవత్సర చందా : ఏజెంటు ద్వారా రు.80లు, పోస్టుద్వారా రూ.85లు
మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ./డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 276645420, 27663761
మేనేజర్: 27673787, ఫ్యాక్స్: 2763921.
Website: www.prajasakti.com, e-mail: prajasakti@hotmail.com